# గోదావరి వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, జూన్ 27 – ప్రభాతవార్త: గోదావరి వరదలు వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నిశాఖల




2లో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 28, జూన్ 2023 16 పేజీలు




2 లో..

- విత్తనాలు చల్లే పద్ధతికి ప్రాధాన్యత
- నారుమళ్లు సిద్ధం చేస్తున్న రైతులు
- సాగు ప్రణాళిక ఖరారు
- రైతుబంధు సాయం కింద రూ. 317.28 కోట్లు విడుదల

# వ్యవసాయ పనులు ముమ్మరం

ఖమ్మం వ్యవసాయ విభాగం, ప్రభాతవార్త

తొలకరి పలకరించింది. మృగశిర కార్తె ప్రవేశించిన 10 రోజుల తరువాత తొలకరి పలకరించడంతో రైతులు ఏరువాక ప్రారంభించారు. వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. నార్లు పోసేందుకు నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. నార్లు చేతికి వచ్చే సరికి నెల రోజుల సమయం పట్టనున్నందున వాతావరణ పరిస్థితులను బట్టి నార్లు పోస్తున్నారు. గత రెండు రోజుల నుండి రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. దుక్కులు దున్నుతున్నారు. ఈసారి తొలకరి వర్షాలు ఆలస్యం కావడంతో వ్యవసాయ భూముల్లో జీలుగు విత్తనాలు చల్లలేదు. అదును దాటడంతో నేరుగా నార్లు పోస్తూ వానాకాలం వ్యవసాయ పనులు చేపట్టారు.

# హద్దు మీరుతున్న.. బాలాజీ ఆగడాలు

- అధికారులే అసలు సూత్రధారులా..?
- నిర్మాణం నిలిపివేయాలని చెప్పినా బేఖాతరు...
- గతంలో కలెక్టర్‌ను కలిస్తే విచారణకు ఆదేశం
- బిల్డింగ్‌తో పాటు పక్కనున్న స్థలం కూడా కబ్జా
- దర్జాగా బిల్డింగ్ కడుతున్నా పట్టించుకోని యంత్రాంగం
- వెలుగులోకి వస్తున్న సంజీవని బాధితులు
- విలేఖరుల ఎదుట నిజాలను బయటపెట్టనున్న బాధితులు
- బిల్డింగ్ పక్కనున్న నా స్థలం ఆక్రమించారు : బాధితురాలు సుజాత
- విచారణకు అడ్డుపడే శక్తి ఎవరు..?

కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త:

జిల్లాలో పరిపాలన పగ్గాలు అన్ని పెద్ద బాస్ చేతిలోనే ఉంటాయి... జిల్లాలో ఎవరికి అన్యాయం జరిగినా అందులో సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశిస్తారు... వెంటనే కిందిస్థాయి సిబ్బంది, అధికారులు సమగ్ర విచారణ జరిపి నివేదికను అందిస్తారు. వెంటనే బాధితులకు న్యాయం జరుగుతుంది. అలాంటిది 'సంజీవని' బిల్డింగ్ విషయంలో అధికారులు ఎందుకు కలెక్టర్ సార్ మాటను తిరస్కరించారు...



2 లో..



## విజబుల్ పోలీసింగ్ ద్వారా..

# నేరాల నియంత్రణ

- అక్రమ రవాణా కట్టడికి సరిహద్దులలో ఆరు చెక్ పోస్ట్‌లు
- రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారిని రక్షించేందుకు శిక్షణ కార్యక్రమాలు
- ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి
- ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి రివార్డులు
- నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్‌తో పాటు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ అన్నారు. మంగళవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ల ద్వారా కట్టడి



2లో...

చేయాలన్నారు. ఏసీపీలు తరచూ చెక్ పోస్ట్‌లను సందర్శించి తనిఖీ చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరస్తుల కదలికపై నిఘా ఉండాలన్నారు.



## మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

-జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

9లో...



16లో...

## గిరిజన, గురుకుల పాఠశాలలకు నాణ్యమైన నిత్యావసరాలు సరఫరా చేయాలి

-ఏపీవో, ఇంచార్జ్ డీడీ ఆర్‌సీవో, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్

# నాసిరకం పనులు

- నిర్మాణ దశలోనే కూలుతున్న కల్వర్టులు
- నీరుగారుతున్న ఎమ్మెల్యే ఆశయం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- పనుల నాణ్యతపై ప్రశ్నిస్తే సంబంధిత అధికారి నుండి బెదిరింపులు



కరకగూడెం,ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని భట్టుపల్లి పంచాయతీ అభివృద్ధి పనులలో భాగంగా ఎమ్మెల్యే నిధుల నుండి మురికి కాలువ నిర్మాణానికి రూ.50లక్షల నిధులను కేటాయించడం జరిగింది. అట్టి నిధులతో తలపెట్టిన నిర్మాణ పనులు లోపభూయిష్టంగా జరుగుతున్నాయని, సాక్షాత్తు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆశయాలకు తూట్లు పొడుతూ సంబంధిత గుత్తేదారు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని పంచాయతీ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

16లో...

# గ్రూప్-4 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలి

**నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ**
**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-4 పరీక్షను ప్రశాంతంగా,నిబంధనలకు అనుగుణంగా,పారదర్శకంగా నిర్వహించాలని,ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.జూలై 1న టిఎస్పీఎస్సీ నిర్వహించే గ్రూప్-4 పోటీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం రోజున సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైజన్ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో గతంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా,విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.జూలై 1న రెండు పూటలు నిర్వహించే గ్రూప్-4 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.లైజన్ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్‌లు కేంద్రాలను పరిశీలించాలని, సీటింగ్, లైటింగ్, మరుగుదొడ్లు,త్రాగునీరు,సిసి కెమరాలు వంటివి పరిశీలించాలని అన్నారు.వర్షాకాలం కారణంగా రూట్‌లో ఇబ్బందులు తలెత్తకుండా,ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.టిఎస్పిఎస్సీ గైడ్ లైన్ ప్రతి ఒక్కరు చదవాలని,నిబంధనలు పాటించాలని ఆదేశించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన 73 కేంద్రాల్లో 21,937 మంది అభ్యర్ధులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.ప్రతి కేంద్రంలో ఆశ,ఎఎన్ఎంలను,అవసరమైన మందులను సమకూర్చాలని తెలిపారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు.పరీక్ష రాసే అభ్యర్దులు పరీక్ష కేంద్రాలకు వెళ్లేందుకు రవాణాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా అన్నిరూట్లతో పరీక్ష సమయానికి ముందే బస్సులను నడిపించాలని తెలిపారు.కేంద్రాలలో పారిశుధ్య పనులు మున్సిపల్,పంచాయతీ సిబ్బందిచే నిర్వహించాలని అన్నారు.మిషన్ భగీరథ నీటిని ఆయా కేంద్రాలకు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మహిళా అభ్యర్దులను మహిళా పోలీసు సిబ్బంది తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు.అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ ఆయా కేంద్రాలకు కేటాయించిన అభ్యర్ధులకు పరీక్ష రాసేందుకు సీటింగ్ ఏర్పాట్లు,సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఇన్విజిలేషన్ డ్యూటీలు వేయాలని,కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు.పరీక్ష రోజున ఉదయం 7.30 గంటలకే లైజన్ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్‌లు ఆయా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు గానీ,ఖరీదైన వస్తువులను కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ కేంద్రాలను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల పరిదిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఓఎమ్మార్ సీట్‌పై అభ్యర్థి పేరు ముద్రలు తీసుకోవాలని తెలిపారు.ఓఎమ్మార్ సీట్‌ల పంపిణీ,తదితర అంశాలపై పూర్తిగా వివరించారు.ఎలాంటి ఆభరణాలు ధరించకూడదని,చెప్పులు మాత్రమే ధరించాలని తెలిపారు.అందరి సహకారంతో పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు.ఆర్డీవో వినోద్‌కుమార్ మాట్లాడుతూ లైజన్ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్‌లు సమన్వయం చేసుకుంటూ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు.డిఎస్పీ ప్రకాష్ మాట్లాడుతూ పరీక్ష రాసే అభ్యర్థులను నిశిత పరిశీలనకు పురుషులు,మహిళా పోలీసు సిబ్బందిని విడివిడిగా నియమిస్తామని తెలిపారు.ఎలాంటి సమస్యలు ఉంటే పోలీసు అధికారులకు తెలియజేయాలని తెలిపారు.బందోబస్తులో పోలీసు సిబ్బందిని నియమిస్తామని తెలిపారు.మెట్‌పల్లి డిఎస్పీ రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి చెప్పులు మాత్రమే ధరించాలని,ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతించబోమని తెలిపారు.ఈ సమావేశంలో ఎన్‌డిఎస్పీ రవీంధర్‌కుమార్,వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్,లైజన్ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్‌లు,ప్లైయింగ్ స్క్వాడ్‌లు,తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం


మొదటి పేజీ తరువాయి

అదునులో వర్షాలు కురవకపోవడంతో మెట్ట పంటలైన కంది, పెసర సాగుకు రైతులు ముందుకు రావడం లేదు. నష్టపోతామేమోనని ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలోపు నాట్లు వేయడం పూర్తిగావిస్తారు. ఈలోపు ఆశించిన వర్షాలు కురిసి ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేస్తారనే నమ్మకంతో వానాకాలం వ్యవసాయ పనుల్లో భాగంగా నార్లు పోస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లు, బావుల కింద ఎక్కువ శాతం నారుమళ్లు సిద్దం చేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేయడంతో రైతులు బయట అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేసుకుని సిద్ధంగా ఉంచుకున్నారు. మరో వైపు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గత యాసంగిలో అకాల వర్షాలు, ఈదురుగాలులకు వరి పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ వానాకాలంలోనైనా అదునులో వర్షాలు కురిసి పరిస్థితులు అనుకూలిస్తే ఆశించిన దిగుబడి పొందవచ్చని అనుకుంటున్న రైతులకు నిరాశే ఎదురైంది. ఇప్పుడిప్పుడే రుతుపవనాలు విస్తరించడంతో వాతావరణం చల్లబడి రెండు రోజులుగా అక్కడక్కడా వర్షాలు పడుతుండడంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు అంకురార్పణ చేశారు.

## మేరా బూత్ సబ్ సే మజ్బూత్ ప్రసంగాన్ని వీక్షించిన బీజేపి నాయకులు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో బీజేపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక బీజేపి శ్రేణులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగంలోని ముఖ్య అంశాలను వివరించారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఉందన్నారు. క్రమశిక్షణకు మారు పేరుగా బీజేపి కార్యకర్తలు నిలుస్తున్నారన్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ లో బూత్ కమిటీల ఆవశ్యత వారి సేవలు వెలకట్టలేనివన్నారు. బూత్ కమిటీ లేకపోతే ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి హోదాల్లో బీజేపి ఉండేది కాదన్నారు. బీజేపీలో బూత్ కమిటీకి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. అలాగే బీజేపీ బూత్ కమిటీ సమాజ సేవలో రాణించాలన్నారు. తమ పోలింగ్ పరిధిలో బూత్ అధ్యక్షుడు కమిటీ బాధ్యతలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. బీజేపి ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను, సుపరి పాలనను, అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. దేశ హితం కోసం సంకల్పంతో బీజేపి బూత్ కమిటీ పనిచేయాలన్నారు. పోలింగ్ బూత్ కమిటీ నిర్మాణం పటిష్టంగా ఉండి ప్రజలకు మరింత దగ్గరవ్వాలన్నారు. అనునిత్యం కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, ముఖ్య విషయాలను, ప్రగతిని పోలింగ్ బూత్ పరిధిలోని ప్రజలకు వివరించడం, ప్రచారం చేసే బాధ్యత బీజేపి పోలింగ్ బూత్ కమిటీపైనే ఉందనే విషయం గుర్తు పెట్టుకొని ముందుకు కొనసాగాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సంస్థాగత ఇన్‌చార్జ్ బింగి కరుణాకర్, జిల్లా బీజేపి ఉపాధ్యక్షులు సంపత్‌రావ్, మండల ప్రధాన కార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, అరెల్లి శ్రీనివాస్, కంకణాల రవీందర్‌రెడ్డి, శీలం శ్రీనివాస్, మడ్డి శ్రీనివాస్, కందల రాజేందర్, కంకణాల సురేందర్‌రెడ్డి, మట్ట పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## గ్రూప్ 4 పరీక్ష సజావుగా నిర్వహించాలి


మొదటి పేజి తురువాయి..

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి జిల్లాలో జులై 1న నిర్వహించే గ్రూప్ 4 పరీక్ష సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జులై 1న టిఎస్‌పిఎస్‌సి ద్వారా నిర్వహించే గ్రూప్ 4 పరీక్షకు జిల్లాలో టిఎస్‌పిఎస్‌సి నియమ, నిబంధనల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి అభ్యర్థులు సజావుగా పరీక్షలు వ్రాసే విధంగా చూడాలని, ఇందుకు గాను అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. జులై 1న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల మొదటి పేపర్, మధ్యా హ్నం 2.30గటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండవ పేపర్ పరీక్ష ఉంటుందని, జిల్లాలో మొత్తం 17వేల 927 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందుకు గాను 43 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి గైడ్‌లైన్స్ ప్రతీ ఒక్కరూ చదివి, నిబంధనలు పాటించాలని, లైజనింగ్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు పరీక్షా కేంద్రాలను ముందస్తుగా సందర్శించి, తాగునీటి, విద్యుత్, సీటింగ్, సిసి కెమరాల ఏర్పాటును, ఇతర మౌళిక వసతులను సరి చూసుకోవాలని సూచించారు. పరీక్షా రోజు పరీక్ష కేంద్రం, పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. గ్రూప్ 4 పరీక్షకు 15 నిమిషాల ముందుగా పరీక్ష కేంద్రం గేట్ మూసివేయాలని, ఉదయం జరిగే పరీక్షకు 8గంటల నుంచి 9.45 గంటల వరకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 1గంట నుంచి 2.156 గంటల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం గేటు ముసిన తరువాత ఎవరిని లోపలికి అనుమతించబడదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను పోలీసుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూం నుంచి నిబంధనలు పాటిస్తూ తరలించాలని అన్నారు. ముందుగా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ్ అధికారులు, రూట్ అధికారులు, పరీక్ష రోజు చేయాల్సిన విధి, విధానాలను క్షుణ్ణంగా వివరించారు. పరీక్ష కేంద్రాల్లో సీటింగ్, రూమ్ వారీగా అభ్యర్థుల కేటాయింపు, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్‌లో సిసి కెమరాలు ఏర్పాటు తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా అధికారులు, తహాశీల్దార్‌లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, చీఫ్ సూపరింటెండెంట్‌లు తదితరులున్నారు.

## దివ్యాంగులు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

**- అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న వారందరికీ ఓటర్‌గా నమోదు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ - అక్టోబర్ 4న ఫైనల్ పబ్లికేషన్ - జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** పిడబ్ల్యూడి(దివ్యాంగులైన) ఓటర్ల కొరకు ఎన్నికల సంఘం మరిన్ని సౌకర్యాలను కల్పించిందని, దానికి అనుగుణంగా దివ్యాంగులైన ఓటర్లు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం దివ్యాంగులైన ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ బూత్‌ల వద్ద సౌకర్యాలను కల్పించే దిశగా చర్యలను చేపట్టడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులైన వారు ఫారం 8 ద్వారా ఎటువంటి ధృవీకరణలను జతచేయాల్సిన అవసరం లేకుండా, వారు దివ్యాంగులని మార్క్ చేసి ఇచ్చినచాలని, ఇదివరకే ఓటరు గుర్తింపు కార్డు ఉన్న వారు కూడా ఫామ్ 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో జూన్ 23 నాటికి ఇంటింటి ఓటరు సర్వేను పూర్తిచేసుకోవడం జరిగిందని, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారిగా కొత్తవారిని ఓటరుగా గుర్తించడం, ఓటరు ఫోటోలలో మార్పులు, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు లేదా మార్పు ఇతర సౌకర్యాల కల్పన గురించి జూలై 24 లోగా తెలియజేయాలన్నారు. ఒక చోటు నుండి మరో చోటుకు ఓటు హక్కును బదిలిచేయాలనకునే వారు నేరుగా ఫారం సమర్పిస్తే సరిపోతుందని, ఆటోమెటిక్‌గా ఇదివరకు ఉన్నటువంటి ఓటు గుర్తింపు కార్డు రద్దయి దరఖాస్తు చేసిన స్థానానికి వచ్చేస్తుందని తెలిపారు. రివిజన్ ఆక్టివిటిలో భాగంగా అగస్టు 2న డ్రాఫ్ట్ ఎలక్ట్రోరోల్ ఏర్పాటు చేసిన అదేరోజు నుండి 31 అగస్టు వరకు ఫిర్యాదులను స్వీకరించి సెప్టెంబర్ 22 నాటికి అభ్యంతరాలను తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 4న ఫైనల్ పబ్లికేషన్‌ను విడుదల చేయడం జరుగుతందని తెలిపారు. జిల్లాలో చేపడుతున్న ఎన్నికల పనులను పరిశీలించిన ఎన్నికల పర్యవేక్షకులు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారన్నారు. జిల్లాలో అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న వారందరికి ఓటర్లుగా గుర్తించేలా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, డిగ్రీ, ఇంజనీరింగ్, వైద్య కళాశాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అన్ని నియోజకవర్గాలలోని బిఎల్‌ఏల ద్వారా 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా గుర్తించబడేలా ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను స్థానిక తహసిల్దార్లు పరిశీలిస్తారని, అదనంగా ఏమైన సౌకర్యాల కావాల్సి వస్తే సూచించాలన్నారు. కలెక్టర్ అంతకుముందు ఈవీఎం గోడౌన్‌లో ఎఫ్ఎల్‌సి చెకింగ్‌ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, శిక్షణ జాయింట్ కలెక్టర్ నవీన్ నికొలస్, డిఆర్‌డిఓ శ్రీలత, తహసిల్దార్ సుధాకర్, డిప్యూటీ తహసిల్దార్ తహసీన్, బిఎస్పీ పార్టీ ప్రతినిధి గోలి అనీల్‌కుమార్, బీజేపి పార్టీ ప్రతినిధి నాంపెల్లి శ్రీనివాస్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహన్‌చారి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి పి.శివ, టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెల్లి రవీందర్, అధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

*మహబూబాబాద్, జూన్27, ప్రభాతవార్త*

ఐసిడిఎస్ పరిరక్షణకై అంగన్వాడీ ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.జయలక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 16న ఆదిలాబాద్‌లో జీపుజాత ప్రారంభమై మంగళవారం మహబూబాబాద్‌కు చేరుకోవడంతో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అధ్యక్షతన వ్యవసాయమార్కెట్ వద్ద సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయినా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఒక్కటి కూడా



పరిష్కారం చేయలేదని, ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు పెంచాలేదన్నారు. 2018లో టీచర్లకు 1500, హెల్పర్‌లకు 750, మినీ వర్కర్లకు 1250 పెంచినా బడ్జెట్ నుండి ఐసిడిఎస్‌కు 40శాతం నిధులు తగ్గించడం వలన రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతున్నాయి. సుప్రింకోర్టు అంగన్వాడీ ఉద్యోగులకు 1972చట్టం ప్రకారం గ్రాట్యువిటికి అర్హులని తెలియజేసినా ఇప్పటి వరకు దీనిపై స్పందన లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం కూడా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా పనిభారం పెంచుతున్నాయని వీటి పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహబిందు, సిఐటియు అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, నాయకులు సరోజ, తిరుపతమ్మ, మంగమ్మ, శివకుమారి, సుజాత, స్వప్న, మంజుల, సరస్వతి, జ్యోతి, పుష్ప, రమ, సంధ్య, పద్మ, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, మల్లేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో ఉన్న కాలువను పునర్‌నిర్మించి న్యాయం చేయాలి

*డోర్నకల్, జూన్27, ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 118/1/ఈ/1/1 లో గల ఎకరం భూమిలో ఆనంద్‌శర్మ పంట పండించుకొని జీవనం సాగించు కునేవాడు. ఎర్రమట్టితండా, నాగుబండి కుంట, సత్యనారాయణకుంట ద్వారా తరతరాల ుగా వర్షపు నీరు కాలువ ద్వారా బతుకమ్మ చెరువుకు చేరుతాయి. అయితే మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన చిర్ర వీరభద్రం అట్టి కాలువను పూడ్చివేసి తన భూమికి ఆనుకొని ఇంకో కాలువను ఏర్పాటు చేశాడని దీంతో కాలువ ద్వారా పూర్తిగా పంట నష్టం జరుగుతుందని మంగళవారం ఆనంద్‌శర్మ వాపోయాడు. ఇట్టి విషయంపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పిర్యాదు చేశానని, అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని గతంలో ఉన్న



కాలువను మరల నిర్మించే విధంగా చర్యలు చేపట్టి తగు న్యాయం చేయాలని ఆనంద్‌శర్మ కోరుకుంటున్నాడు.

## నేరాలు-దారుణాలు

### వైరా బస్టాండ్‌లో గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



*వైరా,జూన్27,ప్రభాతవార్త:*

వైరా ఆర్‌టిసి బస్టాండ్‌లో ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆర్‌టిసి బస్సులో తరలిస్తున్న 20 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎస్సై కిరీటి తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. చత్తీస్‌ఘడ్ నుండి ముగ్గురు యువకులు, ఒక యువతి 20 కేజీల గంజాయిని బ్యాగుల్లో హైదరాబాద్‌కు తరలించేందుకు భద్రాచలం బస్టాండ్ వదనదకు వచ్చి భద్రాచలం నుండి హైదరాబాద్ వెళ్లే ఆర్‌టిసి బస్సులో గంజాయిని తరలిస్తున్నారు. ఎక్సైజ్ పోలీసులు బస్సులను ఆకస్మిక తనిఖీ చేస్తుండగా వైరా బస్టాండ్‌లోకి వచ్చిన భద్రాచలం ఆర్‌టిసి బస్సును చాకచక్యంగా ఆపి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బస్సులో తరలిస్తున్న నాలుగు బ్యాగులను ఇద్దరు యువకులు, ఒక యువతిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసులు కన్నుగప్పి మరో యువకుడు పరారయ్యాడు. పట్టుబడిన వారు 19 సంవత్సరాల వయస్సు గల యువకులుగా గుర్తించారు. పట్టుకున్న గంజాయిని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. గంజాయి తరలిస్తున్న యువకులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

### ప్రతిభను వెలికి తీసే వేదిక రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్

*కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*



తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా రాష్ట్ర విభాగం ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జూలై 2న నిర్వహించబోయే రాజీవ్‌గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్‌లో కామేపల్లి మండలంలోని 16 నుండి 35సంవత్సరాల యువతీ,యువకులు పాల్గొనాలని కామేపల్లి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్ మంగళవారం పిలుపునిచ్చారు.ఈ క్విజ్ పూర్తిగా ఆన్‌లైన్ లోనే మీరు ఉన్నచోటే మీ మొబైల్ నుంచి పాల్గొనేందుకు అవకాశం 7661899899కు మిస్‌కాల్ ఇవ్వడం ద్వారా ఫోన్‌కు వచ్చే లింక్ ఓపెన్ చేసి రిజిస్టర్ చేసుకున్నాక వివరాలు నమోదు చేస్తే హాల్ టికెట్ వస్తుందన్నారు.జూలై 2న ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల మధ్యలో 60నిమిషాల్లో 60ప్రశ్నలకు సమాధానాలిచ్చి మొదటి 3బహుమతులుగా యువకులకు లాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, ట్యాబ్ లాంటి బహుమతులతో పాటు స్మార్ట్ వాచ్, ఐపాడ్, పవర్ బ్యాంక్ హార్డ్ డ్రైవ్ లాంటి వాటిని కూడా పొందే అవకానశం ఉంటుందని తెలిపారు.నియోజకవర్గంలో మొదటి ర్యాంకు పొందిన మహిళలకు ఎలక్ట్రికల్ స్కూటర్ బహుమతిగా లభిస్తుందని అన్నారు.రిజిస్ట్రేషన్‌కు చివరి తేది జూలై 1ఉన్నందున గడువు తేదిలోపు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

### కుక్కల బెడదను నివారించాలని పండితాపురంలో ఆందోళన

*కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురంలో కానుగుల చైత్ర (4) అనే చిన్నారిపై పిచ్చికుక్క మంగళవారం దాడి చేసింది.ఈ దాడిలో చిన్నారి తీవ్రంగా గాయపడింది.దీంతో స్దానికులు ఆ కుక్కను వెంబడించి కొట్టి చంపారు.చంపిన కుక్కను తీసుకుని వచ్చి కుక్కల బెడద నివారించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు.ఈ విషయమై స్థానిక సర్పంచ్ ను కూడా ప్రశ్నించారు.ఇటీవల పలువురు వ్యక్తులతో పాటు పశువులపై కుక్కలు దాడి చేయడంతో వారు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కలను నిర్మూలించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనను నిర్వహిస్తామని హెచ్చరించారు.కాగాకుక్కల బెడద నివారణకు సత్వరమే అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ మూడ్ దుర్గాజ్యోతి స్పష్టం చేశారు.తద్వారా భయాందోళనలను తొలగించడం జరుగుతుం దన్నారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం



*కోదాడ రూరల్, జూన్ 27 ప్రభాతవార్త*

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు పొన్నం యేసు రామానుజమ్మ, గన్నవరపు వెంకటేశ్వర్లు వాణి, పాలకి సురేష్ జ్ఞాపకార్ధం నిర్మల, వనమా వెంకటేశ్వర్లు, సుధారాణి, ఎలిజాల ప్రదీప్, గీత, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఓరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## పీవైఎల్ రాష్ట్ర మహాసభలపోస్టర్ ఆవిష్కరణ

*కోదాడ టౌన్, జూన్ 27 ప్రభాతవార్త*

ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర 8వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం స్థానిక లాల్‌బంగ్లాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరితమైన వాగా ్దనాలు చేసి నేడు రాజ్యమేలుతుందన్నారు. నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి అమలు చేయలేదని, ఉద్యోగ నోటిఫికేషను లేక నిరుద్యోగులు అభాసుపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై యువకులు ఐక్యమై రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర 8వ మహాసభలు జూలై 4, 5వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలలో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకుని గత ఉద్యమాలను సమీక్షించుకోవడం జరుగుతుందన్నారకు. ఈ మహాసభలకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు అనంతరామయ్య, సురేష్, సైదా, రాజు, మహేష్, రాజేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీ విజేతలకు బహుమతులు అందజేత

*గార్ల, జూన్27 ప్రభాతవార్త:*



స్టేట్ బ్యాంకు ఆఫ్ఇండియా ఆద్వర్యంలో గార్ల బయ్యారం మండలాలలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రకటించి, ప్రశంసా పత్రాలను అందించారు. క్విజ్ పోటీల్లో గార్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మౌనిద్దిన్, వరుణ్, ప్రథమ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం విద్యార్థులు మనోజ్‌కుమార్, రెహమాన్ శాన్వాయ్ ద్వితీయ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ముల్కనూరు విద్యార్థులు స్రవంతి, సమత, తృతీయస్థానంలో నిలవగా విజేతలకు గార్ల ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ దిలీప్‌కుమార్ నగదు బహుమతి ప్రకటించి ప్రశంసా పత్రాలను ఆయన అందజశారు. మొదటి బహుమతిగా 5000, ద్వితీయ బహుమతిగా 4000, తృతీయ బహుమతిగా 3000 రూపాయలను గెలుపొందిన విద్యార్థుల వారిఖాతాలో జమజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు రంగా వెంకట్రావ్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు చింతనిప్పు రమేష్‌లున్నారు.

## గిరిజన సాగురైతులకు భూపట్టాలు ఇవ్వాలి

*గార్ల, జూన్27 ప్రభాతవార్త:*




. పుల్లూరు ఉమ్మడి గ్రామ పంచాయితీ చిన్నబంజరా, కట్టుకుంట తండాలకు చెందిన గిరిజన రైతులు తాతముత్తాల కాలం నుండి సాగుచేసు కుంటున్న అందరికి పట్టాలు ఇవ్వాలని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. సాగుచేసుకుంటున్న గిరిజన రైతులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ మంగళవారం ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పంచాయితీ పరిధిలో సుమారు 1200 ఎకరాలు గిరిజనులు సాగుచేసుకుంటున్న భూమిలో 1100ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చారని, మిగితా 100ఎకరాల భూమికి అదికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టాలు రాలేదని, అనేకమార్లు కార్యాలయం చుట్టు తిరిగి విన్నవించుకున్నా అదిగో ఇదిగో అంటు కాలయాపన చేస్తున్నారని, దీని మూలంగా గిరిజన రైతులు నష్టపోతున్నారని, ఇప్పటికైనా రైతులందరికి పట్టాలు ఇవ్వాలని లేని యెడలా గిరిజన రైతులతో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండల కార్యదర్శి ఎం.వీరభద్రం, ఉపాద్యక్షులు మాలోత్‌మాన్య, మండల అద్యక్షులు సూత్రపు మనోహర్, గిరిజన రైతులు పంచిరాం, మంగిలాల్, వెంకటేశ్వర్లు, బాణోత్ లక్ష్మ, తేజావత్ సునిత, సుమిత్ర, లక్ష్మీ, తేజావత్ వెంకట్రామ్, రమేష్, సరిలాల్, హరిదాస్, తరుణ్, మోతిలాల్, తదితరులున్నారు.




# గురుకుల విద్యాసంస్థల్లో అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల నుండి టెండర్ షెడ్యూల్ ఆహ్వానం

భద్రాచలం (ప్రభాతవార్త):

2023–24 విద్యాసంవత్సరానికి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టీటీడబ్ల్యూఆర్ఈ అండ్ టిఎస్ఈఎస్ గురుకుల విద్యాల సంస్థలకు మ్యాన్ పవర్ సరఫరా కోసం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన ఆసక్తిగల, ఆమోదించబడిన ఎంపనేల్డ్ అవుట్సోర్సింగ్ ఏజెన్సీల నుండి షార్ట్ టెండర్ షెడ్యూలు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 19 గురుకుల/ఈఎంఆర్ఎస్ పాఠశాలలు, ఖమ్మం జిల్లాలో 05 గురుకుల/ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో మ్యాన్ పవర్ సరఫరా చేయాలని ఆయన అన్నారు. ఆసక్తిగల ఔట్సోర్సింగ్ ఏజెన్సీ దారులు ఈనెల 28 నుండి వచ్చేనెల మూడవ తేదీ సాయంత్రం వరకు టెండర్ షెడ్యూల్ ఫారాలు జారీ చేయడం జరుగుతుందని, వచ్చే నెల నాలుగో తేదీ నుండి సాయంత్రం 5 గంటల వరు టెండర్ ఫారాలు సమర్పించవచ్చని, వచ్చేనెల 5వ తేదీ ఉదయం 11 గంటలకు ఐటీడీఏ భద్రాచలంలో సీల్డ్ టెండర్లు తెరవడం జరుగుతుందని ఆయన అన్నారు. టెండర్ షెడ్యూల్ ఫారం ధర రూ.5వేలు రీజినల్, కోఆర్డినేటర్, ఖమ్మం ఎస్బిఐ, పిఓ, ఐటీడీఏ భద్రాచలం బ్రాంచ్‌లో చెల్లించాలని, అలాగే ఈఎండి మొత్తం రూ.1,50,000 రీజనల్, కోఆర్డినేటర్, ఖమ్మం, ఎస్బిఐ, పిఓ, ఐటిడిఏ భద్రాచలం బ్రాంచ్‌లో చెల్లించాలని ఆయన అన్నారు. టెండర్ దారులు టెండర్ షెడ్యూల్ ఫారంతో పాటు నిబంధనలు, షరతులలతోఓపాటు రీజనల్, కోఆర్డినేటర్, ఐటీడీఏ భద్రాచలం నుండి పొందవచ్చునని, షీల్డ్



టెండర్లను డిడిలతోపాటు షెడ్యూల్ ఫారంలో, ఈఎండి యొక్క రీజనల్ కోఆర్డినేటర్, భద్రాచలంలో సమర్పించాలని, టెండర్ షెడ్యూల్‌లో నిబంధనలు, షరతులు పేర్కొనబడ్డాయని, టెండర్లను రద్దు చేయడానికి లేదా వాయిదా వేయడానికి ప్రాజెక్టు అధికారి, జిల్లా కార్యదర్శి గురుకులం భద్రాచలంకు అధికారం ఉందని ఆయన తెలుపుతూ, ఏదైనా సమాచారం కోసం 9182552138 నెంబరుకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు. టెండర్ షెడ్యూల్ ఫారాలు రీజనల్ కోఆర్డినేటర్ ఐటిడిఏ భద్రాచలం వద్ద కార్యాలయ పనివేళల్లో అందుబాటులో ఉంటాయని, డిడీలు మాత్రం ఎస్బిఐ బ్యాంకు నుండి తీసినవి మాత్రమే ఆమోదించబడునని ఆయన తెలిపారు.

## సెమీఫైనల్‌కు చేరిన శ్రీకాంత్ లెవెన్ జట్టు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామంలో గత కొన్ని రోజులుగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో మంగళవారం సీతారాపురం గ్రామానికి చెందిన శ్రీకాంత్ లెవెన్ జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకుంది. ఆసక్తి కరంగా సాగుతున్న ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మంగళవారం శ్రీకాంత్ లెవెన్, సీతారాంపురం వర్సెస్ కమలాపురం జట్ల మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీకాంత్ లెవెన్ జట్టు విజయం సాధించి సెమీ ఫైనల్‌కు దూసుకువెళ్ళింది. సీతారాంపురం జట్టులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారుడికి డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ చేతులమీదుగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కంచె ఏర్పాటు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామ శివారులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ పాయింట్ వద్ద విద్యుత్ ప్రవాహం జరిగి ఒక ఎద్దు విద్యుత్‌ఘాతానికి గురైన సంఘటన పాఠకులకు తెలిసిందే. వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు ఎర్త్ పాయింట్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మంగళవారం ఐరన్ మెస్‌ను ఏర్పాటు చేశారు. ఎర్త్ పాయింట్ సమీపంలో మెస్ లేకపోవడం వల్ల వర్షాకాలంలో విద్యుత్ ప్రవహించి పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా మెస్‌ను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దుమ్ముగూడెంలో ఫిజియోథెరపీ శిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల నందు మంగళవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. ఫిజియో థెరపీ డా.వి.కనకనాగు ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించారు. ప్రతి మంగళవారం లక్ష్మీనగరం గ్రామంలో ఫిజియోథెరపీ క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఉచితంగా నిర్వహించే ఈ క్యాంపులో దుమ్ముగూడెం మండలంలోని దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఫిజియోథెరపీ అవసరమైన విద్యార్థులు, ఐఈఆర్‌పీ టీచర్ రాగిని 9963280621ను సంప్రదించి ప్రతి మంగళవారం ఉచితంగా నిర్వహించే క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

సారపాక, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశ్వర్లు (డిప్యూటీ తహసిల్దార్ సివిల్‌సప్లై) ఆకస్మిక దాడులు నిర్వహించారు. వివరాలలోకి వెళితే కొద్దిరోజులుగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, చిన్న సిలిండర్‌లోకి రిఫిల్లింగ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపించడంతో అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వఉంచిన స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 15 గ్యాస్ బండలను స్వాధీనం చేసుకుని వారిపై 6ఏ కేసు నమోదు చేసి, ఈ సీజ్ చేసిన సిలిండర్లను స్థానిక హెచ్‌పీ గ్యాస్ డీలర్‌కు స్వాధీనం చేసినట్లు డీటీ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డీటీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్యాస్‌లను నిల్వఉంచినా, రిఫిల్లింగ్ చేసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మహ్మద్‌ఖాన్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ నయీమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అతిథిగా పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ పాల్గొని మాట్లాడుతూ.. ఈనెల 29 గురువారం బక్రీద్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముస్లిం అందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం ముస్లింలు గోవులను వధించకుండా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించకుండా ప్రభుత్వం అనుమతించిన పశువులని వధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, మహమ్మద్ అబ్దుల్ గఫార్, అబ్దుల్ సత్తార్, హబీబ్ మొహమ్మద్, పఠాన్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుమ్ముగూడెం మండలం బుర్రవేముల గ్రామస్తులు బుష్పాని రామకృష్ణ, నాగదేవి దంపతులు వారు కుటుంబసభ్యులు ఇచ్చిన సహకారంతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సరెళ్ల జయరామస్వామి ఇచ్చిన ఆర్థిక సహాయంతో ప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ముక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామపెద్దలు, భక్తులు, పాల్గొన్నారు.

## నిరుపేదలందరికీ ఇంటి స్థలం, ఉన్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలి: సిపిఎం

సారపాక, ప్రభాతవార్త:




నిరుపేదలందరికీ ఇంటి స్థలం, ఉన్న వారికి 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ సీపీఎం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ సారపాక పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అర్హత కలిగిన పేదవాళ్ళకి ఇల్లే స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని స్థలం ఉన్నవారికి 5 లక్షలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలని అనానరు. పోడు సాగు చేసుకుంటున్న పోడు రైతులకి ఈ మండలంలో పదివేల ఎకరాల భూమి పోడు సాగు రైతులు చేతిలో ఉందని 2019లో బూర్గంపహాడ్ మండలంలో దరఖాస్తులు 2000 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి అందరికీ జూన్ నెల 30 నుండి పోడు పట్టాలు ఇస్తామని, ప్రభుత్వం చెబుతుంది అందుకు అందరికీ పట్టాలు ఇవ్వాలని, ఇవ్వని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు ప్రజా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, భయ్యా రాము, శ్యామల అజయ్‌కుమార్, కందుకూరి నాగేశ్వరరావు, ఎస్‌కే.అబీదా, గుంటక కృష్ణ, రాయల వెంకటేశ్వర్లు, కనకం వెంకటేశ్వర్లు, వై.అప్పారావు, బర్ల తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల్లో గెలిచిన మహిళలకు బహుమతులు ప్రధానం చేసిన డాక్టర్ తెల్లం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

ప్రస్తుత కాలంలో చిన్నారులతో సహా అందరూ సెల్ఫోన్లకు అంకితమై సెల్ఫోన్లో ఆటలు ఆడుతూ రేడియేషన్కు గురవుతున్నారని డాక్టర్ తెల్లం వెంకటరావు తెలిపారు. భద్రాచలంలోని కొత్తపేట కాలనీలో ఏడు పెంకుల ఆట ఆడి ప్రతిభ కనబరిచిన మహిళలకు యువకులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్వకాలంలో సెల్‌ఫోన్లు లేకపోవడం వల్ల అందరూ కబడి కోకో ఏడు పెంకులాట వంటి ఆటలు ఆడి శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే వాళ్ళని అన్నారు. ఈరోజుల్లో అంతా మొబైల్ ప్రపంచంగా మారి అందరూ రేడియేషన్ గురై రేడియేషన్ వల్ల శరీరంలోని కొన్ని కణాలు పాడవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు రత్నం రమాకాంత్, బాంబోతుల రాజీవ్, యూత్ కార్యదర్శి వెంకట్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

## ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ తరగతులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ప్రతి స్వశక్తి సంఘ సభ్యురాలు వారి ఆర్థిక పెరుగుదలకి,జీవన నాణ్యతకు పంచ సూత్రాలు పాటించాలని అవి,జీవిత క్రమం అవసరాల కోసం ఆర్థిక ప్రణాళిక,తెలివిగా ఖర్చు చేయడం,తెలివిగా పొదుపు చేయడం,అవసరానికి రుణం తీసుకోవడం,భీమా-పెన్షన్ లాంటివి తీసుకొని కుటుంబ పరిరక్షణకు పాటుపడే విధంగా ప్రణాళికలు చేసుకొని ముందుకు వెళ్లాలని మండల సెర్ప్ శిక్షకులు యం.రమ,యం.పావనిలు అన్నారు.మంగళవారం జగిత్యాల సెర్ప్ కార్యాలయంలో విఓఏలకు ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగింది.మహిళలు ఇంట్లో పురుషులకంటే పొదుపులు చక్కగా చేస్తూ కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా ఉంటారని,అలాగే ప్రతి మహిళ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా అందించే భీమా సౌకర్యం ఉపయోగించుకోవాలని అన్నారు.ఇట్టి శిక్షణతో సమాఖ్య సభ్యులు భారతి,శ్రీలత,సుమలత,ఎపియం వి.గంగాధర్,సిసిలు పి.విద్యాసాగర్, పి.గంగారాం,బి.రవీంధర్, సిహెచ్ సంతోష్, బి.రాజేంధర్,సిబ్బంది పద్మ,సురేంధర్, అశోక్,అన్ని గ్రామాల విఓఏలు పాల్గొన్నారు.

## రాజారాంపల్లి పశువుల వారసంత బంద్‌కు పోలీసులు పటిష్ట ఏర్పాట్లు

ఎండపల్లి,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో ప్రతి మంగళ వారం నిర్వహించే పశువుల, గొర్రెల,మేకల వారసంత బక్రీద్ పండుగ వల్ల క్రయ విక్ర యాలకు అవాంతరం ఏర్పడింది. అందుకు గాను వెల్గటూర్ ఎస్సై కొక్కుల శ్వేత పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.ఇదే సమయంలో తొలి ఏకాదశి పర్వదినం ఉండటంతో మాంసాహార ప్రియులు వారసంతలో వ్యాపారం నిర్వహించే వారి వ్యక్తిగత వ్యాపార కేంద్రాల వద్ద మేకలు,గొర్రెల కొనుగోళ్లు భారీ ఎత్తున జరిగాయి.కేవలం పశువుల కొనుగోలు,అమ్మకాలు నిలిపి వేయాలని ప్రభుత్వం తెలిపినప్పటికీ గొర్రెల,మేకల అమ్మకాలు కూడా వారసంత నిర్వహించే ప్రదేశంలో అమ్మకాలు నిర్వహించేది లేదని తేల్చి చెప్పారు.రాజారాంపల్లి గ్రామంలో మేకల గొర్రెల క్రయ విక్రయదారులు 54 మంది రాజన్నల కులానికి చెందిన వారు ఉండగా,32 మంది యాదవ కులానికి చెందిన వారు ఉన్నారు.వారసంత వేలం పాటలో ఈ వ్యాపారస్తులు ముప్పై శాతం అదనపు వాటకు హక్కుదారులుగా ఉన్నారు.జూలై నెల నుంచి మంగళవారం పశువుల వారసంత యధావిధిగా కొనసాగుతుందని వారు తెలిపారు.

# పేద విద్యార్థులకు సాయం అందించడం అభినందనీయం

### డిఈవో జగన్ మోహన్‌రెడ్డి

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూనే విద్యార్థి దత్తత స్వచ్ఛంద సంస్థ పేరుతో పేద విద్యార్థులకు సాయం చేయడం అభినంద నీయమని జగిత్యాల డిఈవో జగన్మోహన్‌రెడ్డి అన్నారు.ధర్మపురికి చెందిన గొల్లపల్లి గణేష్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ గత కొన్ని సంవత్సరాలు నుండి విద్యార్థి దత్తత కార్యక్రమం పేరుతో దాతల సహకారంతో పేద విద్యార్థులకు బ్యాగులు,నోటు పుస్తకాలు,ఇతర సామాగ్రిని కిట్ల రూపంలో ప్రతి ఏటా పంపిణీ చేస్తున్నారు. ఇటీవల వేసవి సెలవుల్లో సోషల్ మీడియా ద్వారా గణేష్,పేద విద్యార్థులకు సాయం కోసం విరాళాలు సేకరించగా స్థానికులు వివిధ ప్రాంతాలకు చెందిన దాతలు రూ.5 లక్షలు విరాళాలు అందించారు.వాటితో గణేష్ 750 కిట్లను కొనుగోలు చేసి మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో డిఈవో చేతుల మీదుగా ధర్మపురి, బుగ్గారం, బీర్పూర్ మండలాలకు చెందిన పేద విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా ర్థులకు విలువలతో కూడిన విద్యను బోధించాలని సూచించారు.విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవాటు చేసుకుంటే,భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యా యుడు గణేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న సాయం చాలా గొప్పదని,వారి సాయం తో సేవా కార్యక్రమాలు కొనసా గిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో భూమయ్య, పాఠశాల ప్రధానో పాధ్యా యుడు చెరుకు రాజన్న,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల భీమా చెక్కు అందించిన పోస్టల్ ఎస్పీ

### రూ.399కే రూ.10 లక్షల ప్రమాధ భీమా

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఎస్పీ శ్రీనివాసరావు పిలుపు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు కరీంనగర్ పోస్టల్ సూపరిండెంట్ శ్రీనివాసరావు మంగళవారం రూ.10 లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేశారు.జిల్లాలోని కొడిమ్యాల మండలం,డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన,లయిశెట్టి వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.అతను పోస్ట్ ఆఫీస్‌లో రూ.399కే రూ.10 లక్షల ప్రమాద భీమా పథకాన్ని తీసుకోవడంతో అతడి కుటుంబానికి భీమా కింద రూ.10 లక్షలు మంజూ రయ్యాయి.దీనికి సంబంధించిన చెక్కును మంగళ వారం వెంకటేష్ కుటుంబ సభ్యులకు సూప రిండెంట్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంవత్సరానికి రూ.399 భీమా తీసుకుంటే ప్రమాదవ శాత్తు మృతి చెందిన వారి కుటుంబానికి రూ.10 లక్షల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈనెల 30 తారీకు వరకు ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రతి పోస్ట్ ఆఫీస్‌లో ఈభీమా తీసుకోవచ్చని తెలిపారు. పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కరీంనగర్ సూపరిండెంటెంట్ శ్రీనివాస్‌రావు సూచించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాథగౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ భీమా చేసుకోవాలని మరణించిన కుటుంబానికి ఆసరాగా ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరిండెంట్ కిరణ్‌రెడ్డి, ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ తొర్తి రాజేష్,రేవతి,మెయిల్ ఓవర్సీస్ శ్రీనివాస్,బిపియం షబ్బీర్,పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా రైతుబంధు పథకం

### సిఎం కెసిఆర్‌కు,మంత్రి కొప్పులకు ధన్యవాదాలు

### జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు అశోక్‌రావు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



రైతులకు భరోసాగా రైతుబంధు పథకం నిలిచిందని జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్ రావు అన్నారు.11వ విడత రైతుబంధు పథకంలో భాగంగా పెట్టుబడి సాయం కింద నగదు జమ చేయడం పట్ల గొల్లపల్లి మండలంలోని రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అశోక్‌రావు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 39,54,138 మంది రైతుల ఖాతాల్లో రూ.1921.18 కోట్లు జమ చేసిన ప్రభుత్వం,పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.5000 చొప్పున సంవత్సరానికి ఎకరానికి రూ.10 వేలు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు.రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు పథకం ప్రవేశపెట్టారని,రైతులకు భరోసాగా రైతుబంధు పథకం నిలిచిందని,ఈ పథకం దేశానికే ఆదర్శమని అన్నారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మండల రైతుల పక్షాన సిఎం కెసిఆర్,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## భారాస పార్టీ ఆత్మీయ సమ్మేళనం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం శానబండ గ్రామంలో భారాస పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహా చలం జగన్ ఆధ్వ ర్యంలో మంగళ వారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు,పనులు,గ్రామ అభివృద్ధికై గ్రామంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అబివృద్ధి పనులను గడపగడపకు తీసుకెళ్లి రానున్న రోజుల్లో భారాసా పార్టీని మరింత బలోపేతం చేయాలని జగన్ కోరారు.అదే విధంగా భారాస పార్టీ ప్రతి నాయకుడు,కార్యకర్త కంకణ బద్దులై పని చేయాలని చెప్పారు.అనంతరం పలువురి అభిప్రాయాలు,సూచనలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భారాస పార్టీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్,శానబండ గ్రామ అధ్యక్షుడు గాధం భాస్కర్,సర్పంచ్,బిట్కు పద్మశ్రీహరి,ముస్కు దేవేంధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బొమ్మకంటి వెంకటమ్మ,మాజీ సర్పంచ్,రాంరెడ్డి బుచ్చిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు గాదం శిరీష,కడారి సత్తయ్య,బొమ్మకంటి కమలాకర్, బద్రి, బిటుకు శ్రీనివాస్,గాధం నరేష్,కొమురయ్య, సృజన్, భీమరాజు,మల్లయ్య,లత,శంకరమ్మ,తిరుపతి,రాజు,లింగమ్మ,80 మంది గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాల నుంచి పులిమామిడి, శ్రీనిఖిల్ చేతనా కేంద్రం వరకు సైకిల్ యాత్ర

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



శ్రీనిఖిల్ చేతనా భక్త బృందం పులిమామిడి సైకిల్ యాత్ర భాగంగా మంగళవారం జగిత్యాల పట్టణంలోని శ్రీ లక్ష్మి గణేష్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పులిమామిడి వరకు సైకిల్ యాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా వేద పండితులు సిరిసిల్ల మధుసూధన్ శర్మ మాట్లాడుతూ జగిత్యాల నుండి పులి మామిడి, హైదరాబాద్ శ్రీనిఖిల్ చేతనా కేంద్రం వరకు జగిత్యాల భక్త బృందం సైకిల్ యాత్ర ఉంటుందని అన్నారు.ఆషాడ మాసంలో వచ్చే జూలై 3న గురు పూర్ణిమ సందర్భంగా జగిత్యాల నుంచి శ్రీనిఖిల్ చేతనా కేంద్రం, రంగారెడ్డి జిల్లా, కందుకూరి మండలం గ్రామం పులిమామిడి, శ్రీనిఖిల్ చేతనా కేంద్రం,వరకు చేరుకోవడం జరుగు తుందని అదే విధంగా తెలంగాణ, వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తారని తెలిపారు.ఈ సైకిల్ యాత్ర చేసి భక్తులు జూలై 3న జరిగే గురుపూర్ణిమ రోజున ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమంలో పాల్గొంటామని తెలియ జేశారు.

## ప్రధాని సందేశాన్ని తిలకించిన బిజెపి నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త :

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ప్రసంగాన్ని చందుర్తి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి నర్సింగాపూర్ గ్రామంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, నాయకులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, హన్మయ్యాచారి, పెరుక గంగరాజు, వంకాయల కార్తీక్, లోకోజు సతీష్, చింతకుంట సాగర్, పత్తిపాక శ్రీనివాస్, మటకం మల్లేశం, లక్కర్సు శశికుమార్, మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి, తిరుపతి నాయక్, దురిశెట్టి రాజు, ముకేష్, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రయాణీకుల ఇబ్బందులు పట్టించుకోని రైల్వేశాఖ

**- రైల్వేలైన్ సాధన కమిటీ చైర్మన్ పాండురంగాచార్యులు**

కొత్తగూడెం టౌన్, జూన్ 27 - ప్రభాతవార్త:

సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి కేవలం బొగ్గు రవాణా చేసి సొమ్ము చేసుకోవడానికి మాత్రమే చూస్తుంది తపవ ప్రయాణీకుల ఇబ్బందులు గమనించడం లేదని, ఈ విషయం భారత రాష్ట్రపతికి, రైల్వే మంత్రికి, ప్రధానమంత్రికి రైల్వే అధికారులకు వివరంగా మెయిల్ చేసినా స్పందించడం లేదని కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ కొడమసింహం పాండురంగాచార్యులు ఆరోపించారు. గిరిజన ప్రాంతమైన, పారిశ్రామిక ప్రాంతమైన, జిల్లా హెడ్ క్వార్టర్ అయిన కొత్తగూడెం నుంచి వేల మంది ప్రయాణీకులు నిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారని, దురదృష్టం ఏమంటే కరోనా తర్వాత దేశం మొత్తంలో అన్ని రైళ్లు ప్రారంభించినా కొత్తగూడెం నుంచి ఏడు రైళ్లు వచ్చి పోతూ ఉండగా ఇప్పుడు కేవలం రెండే రైళ్లు మాత్రమే ఉంరారని, గత నెలలో 15 రోజులు మరలా ఈ నెలలో 10 రోజులు నుంచి రైళ్లు లేవని, దీని వల్ల ప్రయాణీకులు మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేవలం ఒక్క ప్యాసింజర్ నుంచి మిగతా రెండు ప్యాసింజర్ రద్దు చేయడంతో ప్రయాణీకుల కష్టాలు వర్ణనాతీతం అన్నారు. హైదరాబాద్‌కు బస్సు ప్రయాణం చేయాలంటే రూ.700 అవుతుందని, అంత ఖర్చుతో కుటుంబ సమేతంగా వెళ్లి రాలేదరని, ఈ విషయాన్ని రైల్వే అధికారులు ఆలోచించాలని అన్నారు.

## పిచ్చయ్య అంతిమయాత్రలో పాల్గొన్న సీపీఐ నాయకులు

చుంచుపల్లి, జూన్ 27 - ప్రభాతవార్త:



విద్యానగర్ కాలనీ ఉప సర్పంచ్ వనమా శ్రీలక్ష్మీ భర్త వనమా పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు మంగళవారం జరిగిన ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. పాడెమోసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, డాక్టర్ రమేష్‌బాబు, వాసిరెడ్డి ప్రసాద్, వెంకన్న, శ్రీను, కరిష రత్నకుమారి, వెంకటలక్ష్మీ, ధనలక్ష్మీ, మద్దెల విజయలక్ష్మీ, జ్యోతి, షాహీన్, షమీమ్, శ్రీలత, శాంతి, లావణ్య ఈ అంతిమయాత్రలో ఉన్నారు.

## క్రీడా పాఠశాలలో 4వ, 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఎంపికలు

కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 27 - ప్రభాతవార్త:

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట, జిల్లాకలెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం మండల స్థాయిలో ఎంపికలు ఎంఈవో ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జూలై 1 నుంచి 5వ తేదీ లోపు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం తెలిపారు. రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ, 5వ తరగతిలో ప్రవేశాల కోసం సంబంధించిన మండల స్థాయి ఎంపికల వివరాల గురించి స్థానిక ఎంఈవోను సంప్రదించాలని, మండల స్థాయి ఎంపికలకు హాజరయ్యే బాలబాలికలు సంబంధిత సర్టిఫికెట్లతో తప్పనిసరిగా హాజరుకావాలని చెప్పారు. ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుంచి పొందిన వయస్సు, విద్యార్హత సర్టిఫికెట్, ఎంఆర్‌వో, పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ పొందిన పుట్టిన తేదీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం వెంట తీసుకురావాలని చెప్పారు.

## 'దేవకి' మేడంకు డాక్టరేట్

**- అభినందించిన సింగరేణి మహిళా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు**

కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:



స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కంప్యూటర్ శాస్త్ర విభాగాధిపతి దేవకి మేడంకు డాక్టరేట్ వచ్చింది. సీవీ గురురావు డీన్ స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్ ఫ్రేమ్‌వర్క్‌ఫర్ ఎఫిషియెంట్ ఎర్లీ బ్రెయిన్ స్ట్రోక్ డిటెక్షన్ అనే అంశంపై సమర్పించిన థీసిస్ పరిశోధనాత్మక గ్రంథమునకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల ఎడ్యుకేషన్ జీఎం వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ నికోలస్, ప్రిన్సిపాల్ శారద, ఇతర సిబ్బంది, అధ్యాపకులు అభినందించారు. లెక్చరర్ దేవకి సాధించిన ప్రగతిలో భర్త మాధవ్‌నాయక్ ప్రోత్సాహంతో చాలా గణనీయమైందని చదువుమీద శ్రద్ధ ఆసక్తిని గమనించి పెళ్లైన తర్వాత కూడా రెగ్యులర్‌గా డిగ్రీ మహిళా కళాశాలలో పూర్తి చేయించారు.

## తుంగారంలో గడపగడపకు బీఎస్పీ

చంద్రుగొండ, జూన్ 27 - ప్రభాతవార్త:



మండలంలోని తుంగారం గ్రామంలో గడపగడపకు బహుజన్ సమాజ్ పార్టీ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచారు. ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బహుజన రాజ్య స్థాపన కోసం ప్రతీ ఒక్కరూ తరలి రావాలని, బీఎస్పీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇనుపనూరి పిచ్చయ్య యాదవ్, చంటి, నవీన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచేందుకు క్విజ్ పోటీలు

కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:

విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఎంపొందించేందుకు ఉద్దేశంతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని 71 స్కూల్స్ నుంచి విద్యార్థులను గుర్తించి 6 కేంద్రాల్లో క్విజ్ నిర్వహించారు. క్విజ్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వారురు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు జూలై 4వ తేదీన జిల్లాస్థాయిలో పోటీ నిర్వహించనున్నారు. కొత్తగూడెం కేంద్రంలో ఆనందఖని ఉన్నత పాఠశాలలో మేనేజర్ రాజబాబు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. లీడ్ బానయంకు మేనేజర్, ఎస్‌బీఐ పోస్టాఫీస్ ఏరియా మేనేజర్, ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.



## త్యాగనిరతికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ

**- ముస్లీంలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**- పాల్వంచ డీఎస్పీ వెంకటేష్**

పాల్వంచ క్రైం, జూన్ 27 - ప్రభాతవార్త:



త్యాగ నిరతికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను పట్టణ, మండల ముస్లీం సోదరులు గురువారం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక డీఎస్పీ వెంకటేష్ కోరారు. బక్రీద్ పండుగ సందర్భంగా మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో పట్టణానికి చెందిన పలువురు ముస్లీం ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఈదుల్ జుహా (బక్రీద్) పండుగను నిర్వహించుకోవాలన్నారు. పట్టణ పరిధిలోని ఇందిరానగర్, పాత పాల్వంచలో గల ఇద్గాలలో పండుగ ప్రత్యేక నమాజ్ గురువారం ఎనిమిది గంటలకు ప్రారంభమై తొమ్మిది గంటలలోపు ముగుస్తుందని, ముస్లీం నాయకులు డీఎస్పీ దృష్టికి తీసుకొని రావడంతో ఆ సమయంలో ఈద్గాల వదనద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సీఐ వినయ్‌కుమార్‌ను, పట్టణ ఎస్సైలు నరేష్, ప్రవీణ్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, షాదీకానా చైర్మన్, జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు ఒడీ ఫయాజుల్ హసన్, మీరా సాహెబ్, జైనుల్లా బుద్దీన్, ఖాజా, అక్బర్, కలీం, మౌలానా ఖురేషి, కబీర్, మస్తాన్ ఖురేషి, ఎండీ మంజూర్ ఖాన్, రషీద్, ఖాజామియా గౌస్‌లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బియ్యం పంపిణీ

కొత్తగూడెం టౌన్:, జూన్ 27 - ప్రభాతవార్త:



ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చంద్రకాంత్ నివాస్ తన పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెంలోని రైటర్‌బస్తీ గొల్లగూడెంలో నిరుపేద కుటుంబానికి 25 కేజీల బియ్యం బస్తాను అందించారు. కుటుంబ సభ్యులు ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలకు సాయం చేయడానికి మరిన్ని హస్తాలు తోడుగా రావాలని వారు కోరారు.

## చైర్‌పర్సన్‌కు సన్మానం

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 27 - ప్రభాతవార్త:



శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగాల్లో కొత్తగూడెం మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్రస్థాయి అవార్డును సాధించిన సందర్భంగా, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌గౌడ్‌ల చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీని టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, రవికుమార్, రాజశేఖర్, ఫయాజుద్దీన్, జన్ను కుమార్, సంపత్, పిల్లి ప్రకాష్, చలం ,నాగ మల్లేశ్వరరావు, టీఆర్ఎస్ రాజు, గౌస్, మైరుద్దీన్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విజయలక్ష్మీ పాదయాత్ర

ఇల్లెందు రూరల్, జూన్ 27 - ప్రభాతవార్త:

ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బానోత్ విజయలక్ష్మీ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పాదయాత్ర చేశారు. కొమ్ముగూడెం, వేపలగడ్డ, రాజ్యాతండా, మామిడి గుండాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలను కలిసి వారి బాగోగులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సురేష్, వీరు, శోభన్, రమేష్, నక్కు పాల్గొన్నారు.

## ముదిరాజ్ యువజన అద్యక్షుడిగా మట్ట రాజ్ కుమార్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండల ముదిరాజ్ యువజన అద్యక్షుడిగా రత్నాపూర్ గ్రామానికి చెందిన మట్ట రాజ్ కుమార్ ను నియమిస్తున్నట్లు మంథని నియోజకవర్గ ముదిరాజ్ ఇంచార్జి అట్టెం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మండలానికి చెందిన ముదిరాజుల ఐక్యతను బలోపేతం చేస్తూ ఆర్థికంగా ఎదగడం కోసం ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అర్హులైన వారికి అందేవిదంగా కృషి చేస్తానని తెలిపారు. అదేవిదంగా తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన రామగిరి మండలానికి చెందిన ముదిరాజ్ కుటుంబ సభ్యులకు దన్యవాదాలు తెలుపుతూ తనను నియమించినందుకు నియోజకవర్గ ముదిరాజ్ ఇంచార్జి అట్టెం రమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజ్ కుమార్ నియామకం పట్ల రత్నాపూర్ ముదిరాజులు హర్షం వ్యక్తం చేశారు.

## పలు అభివృద్ది పనులకు మార్కెట్ కమిటీ పాలకవర్గం తీర్మాణం

మంథని - ప్రభాతవార్త



మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు పాలకవర్గ ం తీర్మాణం చేసింది. మంగళవారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా మార్కెట్ కమిటీ షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి తీర్మాణం చేశారు. అదేవిదంగా మార్కెట్ కమిటీ కార్యలయంలో రెగ్యులర్ సిబ్బంది తోపాటు కార్యదర్శి లేకపపోవటంతో పనులు జరగటం లేదని రెగ్యులర్ సిబ్బందిని నియమించాలనిన తీర్మాణం చేశారు. మార్కెట్ యార్డులోని వరిధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఇబ్బందులు పడినను వారి ధాన్యాన్ని కొనుగోలు చేయటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, కార్యదర్శి సతీష్కుమార్, డైకర్టర్లు గొబ్బూరి వంశీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందనున్న జిఎం పిపి కార్పొరేట్కు ఘన సన్మానం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్న జిఎం పిపి కార్పొరేట్ కె.కొండయ్యకు మంగళవారం సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఎ.మనోహర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందనున్న జిఎం పిపి కార్పొరేట కె.కొండయ్యకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ... జిఎం పిపి కార్పొరేటర్ కె.కొండయ్య సింగరేణిలో వివిధ హోదాల్లో సింగరేణి సంస్థకు సేవలందించారని, పదవీ విరమణ అనంతరం ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో, ఆయురోగ్యాల నడుమ గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఎస్ఇ పర్చేజ్ చంద్రరాజు, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎంవిటిసి మెనేజర్ రంగారెడ్డి, పర్యావరణ అధికారి సురేష్బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు తదితరులున్నారు.

## కుల మతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలి

మంథని - ప్రభాతవార్త



కుల మతాలకు అతీతంగా హిందు ముస్లింలు పండుగలను సంతోషంగా జరుపుకోవాలని మంథని సిఐ సతీష్ అన్నారు. మంగళవారం మంథని పోలీసుస్టేషన్లో బక్రీద్, తొలిఏకాదశి పండుగల నేపథ్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తొలి ఏకాదశి, బక్రీద్ పండుగలు ఒకేసారి రావటంతో హిందు ముస్లింలు కుల మతాలకు అతీతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు లోనుకాకుండా వారి వారి కుటుంబసభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఎక్కడైన ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్వర్, రాణి, గౌతమేశ్వర దేవాలయం చైర్మన్ మేడగోని రాజమౌళిగౌడ్, రెండు మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మంథని ఆర్టీసీ డిపో రక్తదానం శిబిరం

మంథని - ప్రభాతవార్త



టిఎస్ ఆర్టీసీ ఎండి ఆదేశాల మేరకు మంథని ఆర్టీసీ డిపోలో మంగళవారం సిబ్బంది రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని మంథని ఇంఛార్జ్ తాహసీల్దార్ సిరిపురం గిరి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 50 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్బ్యాంకు సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శంకర్, ట్రాఫిక్ ఇంఛార్జ్ ఏంజల్, గ్యారేజీ ఇంఛార్జ్ రామస్వామి, సెకూ ్యరీటి ఇంఛార్జ్ సాగర్, సిబ్బంది కెకె రెడ్డి, గోపాల్, శ్రీనివాస్ తదితరులుల పాల్గొనగా రక్తదానం చేసిన వారికి స్థానిక హెచ్డిఎఫ్సి బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ పండ్లు పంపిణీ చేశారు.

## విద్యా మహాసభలను విజయవంతం చేసుకుందాం

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని ప్రభుత్వ హైస్కూల్ ఏర్పాటై 121 సంవత్సరాలు పూర్తి



చేసుకున్న సందర్బంగా నిర్వహించబోయే విద్యా మహాసభలను అందరం కలసికట్టుగా విజయవంతం చేసుకోవాలని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. మంగళవారం మల్లెపల్లి గ్రామ శివారులోని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు సిబ్బందితో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా మహోత్సవాలకు అందరు సంపూర్ణంగా సహకరించాలని ఆయన కోరారు. 1903-04లో ప్రారంభమైన ప్రభుత్వ విద్య 2023-24 విద్యాసంవత్సరానికి 121 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక విద్యాసంస్థలు పాల్గొనేవిధంగా కార్యచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. రానున్న దసరా, దీపావళి మద్యలో విద్యా మహోత్సవాలు నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా అపూర్వ సంచిక అవిష్కరణ చేయనున్నామని దీనికి ప్రతి ఒక్కరు సహకరిచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్స్పాల్ తాహెర్, ఉత్సవాల సమన్వయ కర్త బుచ్చన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలో విద్యావాలంటీర్ను కేటాయించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ లేనటువంటి పాఠశాలలో విద్యావాలంటర్లీలను నియమించాలని ఇంచార్జి హెచ్ఎం బోయన్న నారాయణ అన్నారు. మంగళవారం విద్యావాలంటర్లీలను నియమించాలని డిఈవో రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ గెజిటెడ్ హెడ్మాస్టర్ లేనటువంటి పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయిలను ఇంచార్జి హెచ్ఎంలగా నియమించడం జరిగిందన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయిలగా ఉండి ఐదు పరీయళ్లు బోధించడం అనేది ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. కొంత మంది ఉపాధ్యాయిలకైతే ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం ఇంచార్జిలుగా పని చేస్తూ ఉన్నారని అన్నారు. విద్యావాలంటరీ కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వెంకటేశ్వర్లు, రమేష్, మహేంద్ర, చంద్ర శంకరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీల నిర్వహణ

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



భారత రిజర్వ్బ్యాంక్ ఆదేశాల మేరకు స్టేట్బ్యాంక్ఆఫ్ఇండియా లీడ్ బ్యాంక్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో అఖిల భారత స్థాయి ఆర్థిక అక్షరాస్యత 2023 క్విజ్ పోటీలను ఇల్లందకుంట జెడ్పిహెచ్ఎస్లో మంగళవారం నిర్వహించామని విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ క్విజ్ పోటీలో ఇల్లందకుంట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, టీఎస్ మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతీబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి మొత్తం 20 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల హుజురాబాద్ విద్యార్థులు పి.వైష్ణవి, ఆర్.రిషితలు ప్రథమ స్థానం పొందగా టేకుర్తి మోడల్ స్కూల్ విద్యార్థులు కె.విగ్నేష్, డి.ప్రవీణ్, ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిసేడు విద్యార్థులు ఆర్.రిత్విక్, ఏ.హాసినిలు తృతీయ స్థానం పొందారన్నారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు రూ.5000, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు రూ.4000, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు రూ.3000 నగదు పురస్కారాన్ని వారి సేవింగ్ అకౌంట్స్కు జమ చేయనున్నట్లు ఎస్బిఐ ఇల్లందకుంట బ్రాంచ్ మేనేజర్ గణష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్టేట్బ్యాంక్ఆఫ్ఇండియా ఇల్లందకుంట బ్రాంచ్ మేనేజర్ గణేష్ నేతృత్వం వహించగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడిపల్లి ప్రధానోపాధ్యాయులు కె.శ్రీధర్, స్థానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సాంబయ్య, ఆంగ్ల ఉపాధ్యాయులు కొండ సత్యం, మండలంలోని 10 ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పి పరమేశ్వర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ప్రశాంతమైన వాతావరణంలో పండగలు జరుపుకోవాలని సిఐ జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా అన్ని మతాలకు చెందిన కుల పెద్దలతో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. రానున్న బక్రీద్ పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఒక మతాన్ని మరొక మతం వారు కించ పరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన కేసులు నమోదు చేస్తామని అన్నారు. కుర్బాన్ సందర్భంగా ఎవరూ కూడా ఆవులను కోయవద్దని పెద్దలు తీర్మాణం చేసి సిఐకి పత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో ఎస్ఐ విజయేందర్; పలు సంఘాలకు చెందిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టు కుటుంబ సభ్యులందరికీ 20 లక్షల ప్రమాద భీమా సౌకర్యం

**- వేములవాడ జర్నలిస్టుల కాలనీకి బోరు బావి విరాళం**
**- ప్రజాస్వామ్యానికి ప్రతీకలు పత్రికా విలేకరులు**
**- ప్రముఖ ఎన్నారై డాక్టర్ తోట రాంకుమార్**



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ, వారి కుటుంబ సభ్యులకు 20 లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పిస్తానని ప్రముఖ ఎన్నారై, సామాజిక సైనికుడు డాక్టర్ తోట రామ్ కుమార్ జర్నలిస్టు కుటుంబాలకు భరోసా కల్పించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియూడబ్ల్యుజెహెచ్ 143 నూతన కార్యవర్గం, సభ్యులు మంగళవారం టిఆర్కె కార్యాలయంలో రాంకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తోట రాంకుమార్ ఇటీవలే డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజాస్వామ్యానికి ప్రతీకలుగా కొనసాగుతున్న జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల కష్టసుఖాల్లో తనవంతు పాత్రను పోషిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ పట్టణానికి చెందిన సుమారు 60 మంది విలేకరులకు నివేశన స్థలాలను గతంలో కేటాయించింది. అట్టి స్థలంలో జర్నలిస్టుల కాలనీ నిర్మాణానికి కార్యాచరణ రూపొందుతుంది. జర్నలిస్టుల కాలనీకి బోరుబావిని విరాళంగా తోట రామ్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లాయక్ పాషా మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకొని, పేదింటి ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు ఆర్థికసాయం అందజేస్తూ, సామాజిక కార్యక్రమాల్లో తనకంటూ ఓ ముద్ర వేసుకున్న తోట రాంకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న వేములవాడ పట్టణంలో 4 టవర్లను నిర్మించి పట్టణానికి ఓ అందమైన రూపాన్ని కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఎడారి దేశంలో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి వేములవాడలో పెట్టుబడులు పెట్టి వందలాది మంది యువకులకు ఉపాధి కల్పిస్తున్న తోట రామ్ కుమార్ అభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, మహమ్మద్ ఆజీమ్‌లతో పాటు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.


## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు
# సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థుల ఎంపిక




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఈనెల 28,29, 30వ తేదీలలో హైదరాబాద్ లోని యూసుఫ్ గూడ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ బాల బాలికల పోటీలలో స్థానిక సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు ప్రీతం (జ్యోతి స్కూల్), ఉద్గిత(సూర్య గ్లోబల్ స్కూల్) జగిత్యాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎంపికైన క్రీడాకారులను విద్యాసంస్థల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్‌రావు, శ్రీధర్ రావు, మౌనిక, అజిత, రజితలు జిల్లా జట్టుకు మంచిపేరు ప్రఖ్యాతలు, మెడల్స్ తీసుకురావాలని క్రీడాకారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్స్, పి.ఈటిలు గౌతం, సుభాష్, నిఖిల్‌లు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు వీరిని అభినందించారు.

## నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరపాలి

**- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన లద్నాపూర్ గ్రామస్తులు**



**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన లద్నాపూర్ గ్రామస్తులు. 2019 నుండి 2023 వరకు గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయకుండా సర్పంచ్ కొందరి అధికారుల సహకారంతో నిధులు దుర్వినియోగం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్ ఎఫ్ సి మరియు 13,14వ ఆర్థిక సంఘం నిధులనుండి సుమారు 20 లక్షల రూపాయల నిధులు గోల్‌మాల్ జరిగాయని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామానికి మంజూరైన నిధులను కూడా ఖర్చు పెట్టకుండా సింగరేణి ప్రభావిత గ్రామమైన లద్నాపూర్ గ్రామానికి సింగరేణి ప్రైవేటు కంపెనీకి చెందిన వాహనాల ద్వారా ఓబి మట్టితో రోడ్లు వేయించి మరియు అనేక పనులు సింగరేణి ద్వారా చేయించుకొని ప్రభుత్వ నిధులకు బిల్లు పెట్టుకున్నారని అదేవిధంగా హైమాక్స్ లైట్లు, నర్సరీ, పంచాయతీ సిబ్బంది మొదలగు వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లింగయ్య, జమీల్, శ్రీనివాస్, సత్యనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మహిళా సమాఖ్యాలపై వివక్ష తగదు

**- టిఎల్ఎఫ్ భవనాన్ని తిరిగి సమాఖ్యకే అప్పగించాలి**
**- పట్టణ మహిళా సమాఖ్య భవనాన్ని మరో సంస్థకు**
**- కేటాయించడంపై మహిళల ఆగ్రహం**
**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి**
**- మున్సిపల్ కమీషనర్‌కు వినతి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ మహిళా సమాఖ్య సభ్యుల అభ్యున్నతి కోసం కేటాయించిన భవనాన్ని బాల రక్షక్ సదన్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా సమాఖ్యల కోసం కేటాయించిన టౌన్ లెవల్ ఫెడరేషన్ భవనాన్ని బాల రక్షక్ సదన్‌కు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. టిఎల్ఎఫ్ ఏళ్ల తరబడి 60 సమాఖ్యాలు,60 మంది అధ్యక్షురాళ్లు,60 మంది రిసోర్స్ పర్సన్లు ప్రతినెలా 24న సమావేశం నిర్వహిస్తున్నారు. బాల రక్షక్ సదన్‌కు కేటాయిస్తున్నట్లు టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు అరుణకు సమాచారం ఇవ్వలేదని, కనీసం అధికార పార్టీ కౌన్సిలర్లకు కూడా సమాచారం ఇవ్వలేదని వాపోయారు. ఇదేమిటని ప్రశ్నిస్తే కొన్ని నెలలు మాత్రమే తాత్కాలికంగా బాల రక్షక్ సదన్‌కు కేటాయించినట్లు అధికారులు చెప్పడాన్ని తప్పుబట్టారు. మహిళా సమాఖ్య భవనానికి సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో గాని, సిబ్బందిని గానీ అడిగినా సమాచారం ఇవ్వడం లేదని అన్నారు. అధికారుల తీరుతో సమాచారం ఇచ్చేందుకు భయభ్రాంతులకు గురవుతున్నారు. టిఎల్ఎఫ్ భవనం కేటాయింపుపై కాంగ్రెస్ కౌన్సిలర్లు వాకబు చేస్తే నాలుగేళ్లకు లీజుకు ఇచ్చారని, బాల రక్షక్ సదన్ నిర్వాహకులు చెప్పారన్నారు. మహిళలకు సంబంధించిన కుట్టు మిషన్లు, జూట్ మిషన్లకు రక్షణ లేకుండా పోయింది. కుట్టు మిషన్ల శిక్షణా శిబిరం, స్పోర్ట్స్ సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి మహిళలు ఇబ్బంది పడుతున్నారు. కలెక్టరేట్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం హాల్లో సమావేశాలు నిర్వహించుకోవాలని అధికారులు చెప్పడం సరికాదన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి బిసి కేటాయించగా, ఓసిని ఛైర్మన్‌గా చేయడంతో మహిళలకు బాధలు అర్థం చేసుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. బాల రక్షక్ సదన్‌కు తాము వ్యతిరేకం కాదని, మహిళలకు కేటాయించిన భవనాన్ని మహిళా సమాఖ్య తిరిగి అప్పగించాలని, బాల్ రక్షక్ సదన్ కోసం నూతన కలెక్టరేట్ భవనంలో గదులు కేటాయించాలని విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, నక్క జీవన్, కౌన్సిలర్ ఆసియా సుల్తానా, సహారా అన్జుం, మాజీ కౌన్సిలర్ అల్లాల సరితరమేష్, బింగి సుమరవి, పులి సునీతరాము, గాజుల రాజేందర్, మన్సూర్, నేహాల్, గుండా మధు, రాజేష్, చాంద్‌పాషా, కచ్చు హరీష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకోసమే ప్రజల్లోకి వచ్చా

**- ప్రజలకు మెరుగైనా వైద్య సేవలందించడమే ఉచిత శిబిరాలు**
**- రామన్నపేట వైద్య శిబిరంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రజా సేవా చేయడానికే ప్రజల్లోకి వచ్చానని చల్మెడ విద్య,వైజ్ఞాన సంస్థల అధినేత చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇంటింట తమ వైద్య బృందం తిరుగుతూ వైద్య పరీక్షలు చేసినంతరం, రిపోర్టుల్లో వచ్చిన ప్రకారం మందులు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో ఎక్కువగా థాయిరైడ్‌తో బాధపడుతున్నారని, దానికి శాశ్వత పరిష్కారం కోసం అన్వేషించి, చికిత్స వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కొందరు తనను రాజకీయం కోసం వైద్య శిబిరాలు పెడుతున్నారని అనడం సరికాదన్నారు. రాజకీయంలోకి రాకముందే తాను వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు, కేసీఆర్ ఆశీర్వదిస్తే చాలు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. అవసరమైనా వారికి తమ ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్, ఎంపీటీసీ మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు జీవన్‌గౌడ్, రాజు, నరేష్‌లు పాల్గొన్నారు.




# టీచర్లు సమయ పాలన పాటించాలి

**- చిన్నారుల హాజరు సంఖ్య పెంచాలి - నాణ్యమైన విద్య అందించాలి**
**- నిబంధనల ప్రకారం పోషకాహారం అందజేయాలి - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**
**- జిల్లా సంక్షేమ అధికారి డా.బి.నరేష్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టీచర్లు సమయ పాలన పాటించి, చిన్నారుల హాజరు సంఖ్య పెంచాలని జిల్లా సంక్షేమ అధికారి డా.బి.నరేష్ పేర్కొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు జగిత్యాల పరిధిలోని జగిత్యాల పట్టణం, అర్బన్, జగిత్యాల రూరల్, మేడిపల్లి, రాయికల్ మండలంలోని సమస్త అంగన్వాడీ టీచర్లకు మంగళవారం స్థానిక ఎల్‌జి గార్డెన్‌లో ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించనైనది. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి డా.బి.నరేష్ పాల్గొని అంగన్వాడీ టీచర్లందరు సమయపాలన పాటించాలని, అంగన్వాడీ కేంద్రంలో ప్రీ-స్కూల్ విద్య సక్రమంగా షెడ్యూల్ ప్రకారం అందించాలని, ప్రీస్కూల్ పిల్లల హాజరు పెంచాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రములకు సరఫరా అవుతున్న కోడిగ్రుడ్లు విడతల వారీగా ప్రతినెల మూడు సార్లు మొదటగా నీలం, రెండవ విడతగా ఎరుపు, మూడవ విడతగా ఆకుపచ్చ రంగులతో కోడిగ్రుడ్లపై అంగన్వాడీ గుడ్లు తెలంగాణ ప్రభుత్వం అను ముద్రతో సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వీటిని ఎప్పటికప్పుడు వినియోగించాలని గ్రుడ్లు కేంద్రంలో పాతవి నిల్వ ఉండకుండా, కేంద్రంలో గ్రుడ్లు చెడిపోకుండా ఉండుటకు ముద్ర, రంగులతో సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. కోడిగ్రుడ్లు 45 గ్రాములు కన్న తక్కువగా ఉన్న, ముద్ర లేకున్నా, నాణ్యత లేకున్నా తీసుకోకూడదని, పాలు, ఇతర పోషకాహార పదార్థములను తీసుకునే ముందే నాణ్యత, పరిమాణాన్ని పరిశీలించి తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార నిల్వలలో వ్యత్యాసం గాని నాణ్యత లోపం గానీ ఉన్నట్లయితే అంగన్వాడీ టీచర్లను బాధ్యులుగా చేసి తగుచర్యలు తీసుకోబడునని సూచించారు. పిల్లలకు, తల్లులకు పోషకాహారం సక్రమంగా అందించాలని తెలిపారు. ప్రతినెల పిల్లలందరి పెరుగుదలపై పర్యవేక్షణ చేయాలని, గ్రోత్ మానిటరింగ్ చేయాలని ముఖ్యంగా లోప పోషణతో ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలలోని లోప పోషణ నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. పోషణ్ ట్రాకర్, ఎన్‌హెచ్‌టిఎస్ అప్లికేషన్లు నందు ప్రతి రోజు అంగన్వాడీ టీచర్, సహాయకుల హాజరు, కేంద్రమునకు హాజరైన తల్లులు, పిల్లల వివరముల ఆన్‌లైన్ నందు నమోదు చేయాలని తెలిపారు. ప్రతినెల పిల్లల ఎత్తు, బరువులు, గ్రోత్ మానిటరింగ్ వివరములు ఆన్లైన్ నందు సరియైన సమయంలో నివేదికలను సమర్పించాలని సూచించారు. ఆన్లైన్ నివేదికల సమర్పణలో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోబడునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని యం. వీరలక్ష్మి, సూపర్వైజర్లు ఎల్.రాణి, జి.జానకి, ఎస్.స్వరూపరాణి, భాగ్యలక్ష్మి, లావణ్య, రాధ, పోషన్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ ఎం.శ్రీధర్, సహాయకులు జీవన్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఆర్టీసీ సామూహిక మెగా రక్తదాన శిబిరం

## -శిబిరాన్ని ప్రారంభించిన ఆర్టీసీ ఆర్ఎం ఎం.ఈ.ప్రభులత



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: సమాజంలోని అన్ని దానాల్లో ఉత్తమమైన దానం రక్తదానం మాత్రమే అని, ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం అవుతుందని, రక్తదాతలు అందరూ ప్రాణదాతలేనని ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎం.ఈ.ప్రభులత పేర్కొన్నారు. తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ పిలుపు మేరకు ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్త రక్తదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మంలోని ఆర్టీసీ నూతన ప్రయాణ ప్రాంగణం సమావేశ మందిరంలో ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ డిపో మేనేజర్(ట్రాఫిక్) రామిశెట్టి రామయ్యల ఆధ్వర్యంలో ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఎ.వి.గిరిసింహారావు పర్యవేక్షణలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన సామూహిక మెగా రక్తదాన శిబిరాన్ని ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎం.ఈ.ప్రభులత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎం ప్రభులత మాట్లాడుతూ.. సమాజంలో చాలా మంది వ్యక్తులు, సంస్థలు రకరకాల దానాలు చేస్తూ ఉంటారాన్నరు. అయితే ప్రమాదంలో తీవ్ర రక్తస్రావమై, ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి మనిషిని కాపాడేందుకు అవసరమైన రక్తాన్ని దానం చేయడం అన్నిటికంటే మించిన దానమని పేర్కొన్నారు. ప్రతి మనిషి శరీరం ఒక కర్మాగారంలాగా రక్తాన్ని తయారు చేస్తున్నందుకు గర్వించాలన్నారు. మంచి కార్యక్రమంలో భాగస్వాములైన ఆర్టీసీలోని పలు విభాగాల ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు, అద్దె బస్సు యజమాను, డ్రైవర్లు, కళాశాల విద్యార్థులు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులందరిని ఆమె అభినందించారు. ఆర్టీసీ ఎండి పిలుపు మేరకు సామాజిక బాధ్యతా కార్యక్రమమైన రక్తదాన శిబిరాల్లో పాల్గొనడానికి ప్రతి ఇంటికి ఒకరు సిద్ధం కావాలని ఆర్ఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్, ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు బాలు, మహమ్మద్ ఫసీలు, స్టాఫ్ నర్సులు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ మేనేజర్ వి.సతీష్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్స్ బస్ స్టేషన్ ఆర్.రఘుబాబు, ఉద్యోగుల సంక్షేమ మండలి సభ్యులు దమ్మాలపాటి శ్రీనివాసరావు, కంట్రోలర్ ఆకుతోట శ్రీనివాసరావు, ఆర్టీసీ ఉద్యోగులు అనిత, అయోధ్య, మాధవరావు, పర్వీనా, రంజన్, పాల్గొన్నారు.




# వరప్రదాత షిర్డీ సాయి మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణము

## -41000 తమలపాకులతో బాబా వారికి అలంకరణ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ వరప్రదాత షిర్డీ సాయి మందిరం వార్షికోత్సవం గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా శ్రీ సాయినాధునికి నాగవల్లీ దళములతో (41000 తమలపాకులతో) అర్చన తదుపరి కనమర్లపూడి శ్రీనివాసరావు బృందం వారిచే హనుమాన్ చాలీసా పారాయణము, మన్యపాశుపత హోమము, సాయి హారతులు, నీరాజన మంత్రపుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, అర్వపల్లి నిరంజన్, వెంకట జగన్మోహన్ రావులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

## - చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు : కామేష్

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 27 - ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ప్యూన్‌బస్తీలో అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్యూన్‌బస్తీలో అక్రమ నిర్మాణం జరుగుతున్న బహుళ అంతస్తు ఎదుట నిరసన తెలిపారు. పట్టణంలో అనుమతులు లేకుండా బడాబాబులు, అధికార పార్టీ నాయకులు నిర్మాణాలు చేస్తున్న మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని, పేదలు చిన్నపాటి నిర్మాణాలు చేసుకుంటే అత్యుత్సాహం ప్రదర్శించే మున్సిపల్ అధికారులు అధికారులకు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నా కనిపించడం లేదని ప్రశ్నించారు. గతంలో సదరు భవన నిర్మాణం జరుగుతున్నప్పుడు అనుమతులు లేవని పనులు నిలుపుదల చేశారని, మరలా ఇప్పుడు నిర్మాణం చేపడుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, వంగా రవిశంకర్, తాటిపాముల హరికృష్ణ, జర్పుల కల్యాణ్‌లు పాల్గొన్నారు.

# అప్రెంటిసిషిప్ కోసం దరఖాస్తుల గడువు పొడిగింపు

కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:



ఐటీఐ అప్రెంటిస్‌షిప్ కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే గడువు జూలై 8వ తేదీ వరకు పొడిగించినట్లు జీఎం హెచ్ఆర్‌డీ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీనిద్వారా అభ్యర్థులు సింగరేణి వెబ్ పోర్టల్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని, ఈ నెల 28వ తేదీతో గడువు ముగియనుండగా, వచ్చేనెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు చెప్పారు.

# గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుటకై దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త: 2023-24 విద్యా సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నందు గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో, ఏఎన్ఎం పోస్టుల కోసం ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయడానికి గిరిజన మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులు పదవ తరగతిలేదా ఇంటర్మీడియట్ పాసై ఉండి ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థలలో 18 నెలల ఏఎన్ఎం శిక్షణ వచ్చిన వారై ఉండాలని, లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, అర్హత పరీక్షల్లో మెరిట్ మార్కులు, టీడబ్ల్యూడి విద్యాసంస్థలో పనిచేసిన అనుభవానికి వెయిటేజ్ ద్వారా ఎంపిక చేయబడును. గిరిజన విద్యా సంవత్సరంలో పనిచేసిన అనుభవం కలిగిన వారికి 20 శాతం ఇవ్వబడునని, ఒక సంవత్సరానికి ఐదు శాతం చొప్పున గరిష్టంగా నాలుగు సంవత్సరాలకు వెయిటేజ్ ఇవ్వబడునని, అభ్యర్థి యొక్క వయసు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలు కలిగి ఉండాలని, నెలకు రూ.22,750 ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జీతం చెల్లించబడుతుందని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థుల తమ దరఖాస్తును అవసరమైన అన్ని పత్రాలతో ఆన్లైన్ వెబ్‌సైట్ ద్వారా జూలై 3 నుండి జూలై 13 లోపు సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం ఉదయం 10:30 నుండి సాయంత్రం గంటల వరకు 7660002032,7981444394 నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

# మాదక ద్రవ్యల నిర్మూలననే లక్ష్యంగా పనిచేయాల్సి అవసరం ఉంది

## -జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా జ్యూడిషల్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మాదక ద్రవ్య ఉత్పత్తి, రవాణా, తీసుకోవడం వలన ఎన్నో నష్టాలు, వాటికి బానిసలుగా మారి ఎలాంటి అసాంఘిక పనులు చేయడానికి వెనుకాడరని, యువత తప్పుద్రోవ పడుతున్నారని, కనుక ఈ మాదక ద్రవ్య నిర్మూలనను చేయాల్సిన అవసరం ఉందని జడ్జి ప్రసంగించారు. బార్ వైస్ ప్రెసిడెంట్ ఎం.తరుణి, పడిసిరి శ్రీనివాసరావు, కాపుల ప్రకాష్‌రావు, డి.సంధ్య, పి.ప్రవీణ్‌కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలి: పిడిఎస్‌యూ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని, సీట్ల భర్తీ ప్రక్రియలో ఆన్లైన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని బిసి డిడి జ్యోతికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు లేరనే కారణంతో పాఠశాలలను మూసి వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు ఉన్నా హాస్టల్ సౌకర్యాన్ని ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఆన్లైన్ విధానంలో సీట్ల భర్తీ వలన అనేక మంది విద్యార్థులు వివిధ కాలేజీల్లో అడ్మిషన్లు పొందినా హాస్టల్ సౌకర్యం వస్తుందో రాదో తెలియక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కాబట్టి వెంటనే ఆన్లైన్ విధానాన్ని ఉపసంహరించి, అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌కు పక్క బిల్డింగ్ కట్టించాలన్నారు. విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. హాస్టల్లో నాణ్యత ప్రమాణాలను పాటించి విద్యార్థులకు నాణ్యమైన హాస్టల్ వసతిని కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పిడిఎస్‌యు జిల్లా నాయకులు సాగర్ మణికంఠ, రవి, కృష్ణ, ఆర్కే గోపి తదితరులు పాల్గొన్నారు.




# ఈపీ టెక్నీషియన్ల బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించాలి

**మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి బి.వెంకటరత్నం**



*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:* సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే ఈపీ టెక్నీషియన్ల బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి బి.వెంకటరత్నం అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఈపీ టెక్నీషియన్ల బదిలీ కౌన్సిలింగ్కు సర్క్యులర్ జారీ చేసి వెంటనే కౌన్సిలింగ్ వాయిదా వేయడం దారుణమన్నారు. ఏ కారణం చేత కౌన్సిలింగ్ వాయిదా వేశారో వెంటనే తెలపాలన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం పునరాలోచన చేసి మానవత్వంలో ఆలోచించి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆయన కోరారు. ప్రసాద్, లక్ష్మన్‌రావు, రాంమూర్తి, విల్సన్, రాజు, శంకర్, మల్లయ్య, నర్సింహారెడ్డి, బిక్షపతి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో చేయూతనిచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

*మణుగూరు రూరల్,జూన్ 27 ప్రభాతవార్త:*



మణుగూరు మండలం బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు చెరుకు సుధా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఏరియా ఆసుపత్రి చేరుకొని నాయకురాలు సుధాను పరామర్శించారు. అనంతరం రూ. 10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఎటువంటి ఆపద వచ్చిన ప్రభుత్వ విప్ రేగా,బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్,వట్టం రాంబాబు,ఎక్స్ లెంట్ యూసఫ్ షరీఫ్,రమేష్,శ్రీనివాసరావు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన కాంట్రాక్ట్ కార్మికులు డిస్పోజబుల్ గ్లాస్‌లా..

**-కార్మికుల ఆకలి కేకలు యాజమాన్యానికి వినిపించడం లేదా**

**-సామాజిక కార్యకర్త,ప్రముఖ లాయర్ కర్నే రవి**

*మణుగూరు రూరల్,జూన్ 27 ప్రభాతవార్త:*
భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన కాంట్రాక్ట్ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా జెన్కో యాజమాన్యం డిస్పో గ్లాస్‌లా వ్యవహరిస్తున్నారని ఇది సరి అయిన పద్ధతి కాదని సామాజిక కార్యకర్త,ప్రముఖ లాయర్ కర్నే రవి అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం లేబర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికుల ఆకలి కేకలు భద్రాద్రి పవర్ ప్లాంట్ యాజమాన్యానికి వినిపించడం లేదన్నారు. గత 27 రోజులుగా కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని,శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలని సమ్మె చేస్తుంటే జెన్కో యాజమాన్యం మాత్రం సంస్థకు కాంట్రాక్టు కార్మికులకు ఏ సంబంధంలేదని చెప్పడం దారుణమన్నారు. పవర్ ప్లాంట్ అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంతో ఖమ్మం జిల్లా లేబర్ ఆఫీసర్‌తో మాట్లాడి మరో మారు అధికారులను చర్చలకు పిలవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో సమ్మె ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఇఫ్టూ జిల్లా నాయకులు ఆర్.మధుసూధన్‌రెడ్డి,కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ బీజేపీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:* మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామంలో మండల బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఇంటింటికీ డోర్ స్టిక్కర్లు, కరపత్రాలు పంపిణీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుంజా రామకృష్ణ, కారం రమేష్, కిషోర్‌బాబు, మంగపాటి మురళీమోహన్‌రాజు, దాట్ల రామకృష్ణంరాజు, నాగేశ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌బీఐ పోటీపరీక్షల్లో ప్రతిభచాటిన ప్రభుత్వపాఠశాల విద్యార్థులు

*పినపాక,జూన్27,ప్రభాతవార్త.*



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళవారం నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటి ద్వితీయ స్థానం సాధించారు.పాఠశాలలో పదవతరగతి చదువుతున్న బి నాగబాబు,బి సాత్విక డివిజన్ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ఎం వెంకటేశ్వరరావు అభినందించి వారికి మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె నాగేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,ఏడూళ్ళబయ్యారం భారతీయ స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రెస్ ప్రజా చైతన్యయాత్ర

*అశ్వాపురం,జూన్27,ప్రభాతవార్త.*
కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి మంగళవారం స్థానిక పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య,సీనాయర్ నాయకులు గాదె కేశవరెడ్డితో కలిసి మండలంలో ప్రజా చైతన్యయాత్ర నిర్వహించారు.ప్రజాచైతన్య యాత్రలో భాగంగా పాములపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వరంగల్ డిక్లరేషన్ మరియు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కరదీపికలను పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## టీడీపీ నాయకుల అరెస్టు అన్యాయం

**- పినపాక నియోజకవర్గ టీడీపీ నేత వట్టం నారాయణదొర**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*



అన్యాయంగా తెలుగుదేశం పార్టీ నాయకులను అశ్వాపురం పోలీసులు అరెస్టు చేశారని, వారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పినపాక నియోజకవర్గ టీడీపీ నేత వట్టం నారాయణదొర అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. అప్పటి టీఆర్ఎస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్యపై మరో టీఆర్ఎస్ వర్గంకు సంబంధించిన నాయకుల ప్రోత్సాహంతో జరిగిన దాడిపై పరస్పర ఆరోపణలు అందరికి తెలిసిందే అన్నారు. ఈ వివాదంలో ఎలాంటి సంబంధం లేని టీడీపీ మండల అధ్యక్షులు తుళ్లూరి ప్రకాష్‌రావు, రమేష్‌లపై కేసులు పెట్టారన్నారు. ఇటీవల రమేష్‌ను అరెస్టు చేసి తుళ్లూరి ప్రకాష్‌రావును అరెస్టు చేయడం కోసం పలు రకాలుగా వేధించడం ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనమన్నారు. వాస్తవాలను పరిశీలించుకుండా, తెలుసుకోకుండా కేసులు పెట్టడం దారుణమైన చర్య అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చివరి ఘడియలు పడ్డాయని, ఇలాంటి దుష్ట చర్యలు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## దోమల మందు పిచికారి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బంది మండలంలోని పగిడేరు గ్రామపంచాయతీ శాంతినగర్ గ్రామంలో దోమల మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, మెదడు వాపు తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఇళ్ల యందు దోమల మందు పిచికారి చేయించుకోవాలని సూచించారు. రాంప్రసాద్, ఉమేష్, కౌసల్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రక్తదానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపో నందు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 20 మంది ఆర్టీసీ కార్మికులు రక్తదానం చేయగా వారందరికి క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, పండ్ల రసాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రటరీ మీరా హుస్సేన్, ట్రెజరర్ ఎ.నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, కె.చంద్రమోహన్, గురు మూర్తి, వాజిద్, బి.శ్రీనివాస్, సత్యప్రకాష్, డాక్టర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

**- నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టుబడితే తప్పనిసరిగా సీజ్ చేస్తాం**

**- పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు, జరిమానాలు తప్పవని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అయ్యప్ప టెంపుల్ వద్ద మంగళవారం ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ నేతృత్వంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కూడళ్లలో ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనాల ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపటం, మద్యం సేవించి వాహనాలు నడపితే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. పెద్దపల్లిలో బైపాస్ లేని కారణం వల్ల వాహనాల రద్దీ ఉంటుందని, భారీ వాహనాలు ఎక్కువగా వస్తుంటాయని, దురదృష్ట వశాత్తులు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ధరిస్తేనే ప్రాణాపాయం నుంచి తప్పించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ దత్తు ప్రసాద్ శర్మ, సిబ్బంది అనిల్ ప్రసాద్ పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలి

**- జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ పిలుపునిచ్చారు. జూలపల్లి మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈజిఎస్‌లో 100 రోజుల పని పూర్తి చేసిన 35 మంది మహిళలను గుర్తించి వారికి జ్యూట్ బ్యాగులు కుట్టడంలో శిక్షణ ఇస్తారని అన్నారు. ఈ శిక్షణ సమయంలో ప్రతీ ఒక్కరికి రోజుకు 272 రూపాయలు, వారికి కావాల్సిన భోజన వసతి ఏర్పాటు చేశారని, ఈ శిక్షణ 13 రోజుల పాటు ఉంటుందని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని, వారికి స్వయం ఉపాధికి బ్యాంక్ ద్వారా లోను సదుపాయం కూడా ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలకు ఇది మంచి అవకాశమని, రానున్న రోజుల్లో మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటుచేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మొగురం రమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ ఎపిడి సత్యనారాయణ, ఎస్‌బిఐ ఆర్‌సిటి డైరెక్టర్ సంపత్‌కుమార్, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, ఎపిఓ సదానందం, ట్రైనింగ్ అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే ఎన్నికలు వాయిదా

**- హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఓటమి భయంతోనే సింగరేణి ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేయించిందని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ విమర్శించారు. మంగళవారం యైటింక్లయిన్‌కాలనీలోని హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకున్న క్రమంలో గుర్తింపు సంఘం టిబిజికెఎస్ ఓడిపోతే దాని ప్రభావం ఎమ్మెల్యేలపై పడుతుందని కలెక్టర్లతో లేఖలు వ్రాయించి కోర్టు ద్వారా ఎన్నికలు వాయిదా వేయించారని అన్నారు. గుర్తింపు సంఘంతో లోపాయికారి ఒప్పందాలు చేసుకున్న ఎఐటియుసి, బిఎంఎస్ కార్మిక సంఘాలు ఎన్నికల నిర్వహణను అడ్డుకుంటున్నాయని అన్నారు. సింగరేణి యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తున్న సంఘాలను కార్మికులు గమనిస్తున్నారని, డిప్యూటేషన్ దందాలకు తెరలేపి సీనియారిటీకి సంబంధం లేకుండా కార్మికులను దోచుకుంటున్నారని అన్నారు. ఈ నెల 28న నిర్వహించిన ఫిట్టర్, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్ల కౌన్సెలింగ్ రద్దు కావడం, ఆర్థిక ఒప్పందాలు కుదరనందుకే కొందరు అవినీతి అధికారులు కుట్ర పన్ని కౌన్సెలింగ్‌ను రద్దు చేశారని ఆరోపణలు వినవస్తున్నాయని అన్నారు. సింగరేణిలో పారదర్శకత లోపించిందని, సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని కార్మిక సంఘాలకు చర్చలకు ఆహ్వానించాలని అన్నారు. సమావేశంలో సెంట్రల్ కమిటీ మెంబర్ గోపాల్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షుడు రావు రమేష్, అజీమ్, ఆరె మల్లేష్, లక్ష్మయ్య, శ్రీనివాస్, రాజు, సుమంత్ రెడ్డి తదితరులున్నారు.

# సరికొత్త టెక్నాలజీతో గ్రామాల్లోకి బిఎస్ఎన్ఎల్ సేవలు

**- బిఎస్ఎన్ఎల్ డిజిఎం దినేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాబోయే మూడు నెలల్లో జిల్లాలో బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు అందుబాటులోకి రానున్నాయని డిప్యూటీ జనరల్ మెనేజర్ దినేష్ తెలిపారు. మంగళవారం బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో నిర్వహించిన వినియోగదారుల అవగాహన సదస్సుకు హాజరైన ఆయన మాట్లాడారు. కరీంనగర్ పరిధిలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల 15 రోజుల క్రితం నిలిచిపోయిన సేవలు తిరిగి ప్రారంభం అయ్యాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంస్కరణలతో బిఎస్ఎన్ఎల్ సేవలు, నూతన టారిఫ్ గల బ్రాడ్ బ్యాండ్, మొబైల్ ప్లాన్స్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ప్రస్తుతం 3జీ సేవలు ఉన్న గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన 4జి సేవలు ప్రారంభం జరుగుతుందన్న ఆయన, సెప్టెంబర్ నెలలో 5జి కూడా వచ్చే అవకాశాలు లేకపోలేదని విశ్వాసం వ్యక్తం చేశారు. సైబర్ భద్రత, ఇంటర్నెట్ స్పీడ్ పరంగా బిఎస్ఎన్ఎల్‌కు సాటి లేదని స్పష్టం చేశారు. బ్రాడ్ బ్యాండ్ సేవలను మరింత మెరుగు పరచడం కోసం అదనంగా మరో కేబుల్ లైన్ వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే నిరంతరంగా సేవలు అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా డిగ్రీ విద్యార్హత కలిగిన యువకులకు ఉపాధి అవకాశాలు, సింకార్డుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. మరిన్ని విషయాల కోసం 9490133533, 9423567609 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ అవగాహణ సదస్సులో ఎజిఎం మోహన్, డివిజనల్ ఇంజనీర్ హరీష్ సింగ్, అధికారులు మహేందర్, రమేష్, రాజశేఖర్, పద్మ, రవి, వినియోగదారులు తదితరులున్నారు.




# ఏరియాలో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలి

**- డిజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఏరియాలో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలని సింగరేణి ఆర్జీ 2 డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ పర్సనల్ విభాగం అధికారులకు సూచించారు. గురువారం పర్సనల్ విభాగం అధికారులతో సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియాలో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు, సిఎంపిఎఫ్, హెచ్‌బిఎల్‌ఆర్‌ఎస్, మెడికల్ కార్డ్స్, క్వార్టర్ల కేటాయింపు, ఉద్యోగుల క్రమశిక్షణ చర్యలు, నామినేషన్ ఫారాలను పూర్తి చేయించడం, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ సమయంలో పేర్లు పంపించేటప్పుడు ఖచ్చితంగా నిబంధనల ప్రకారం అన్ని రకాల డాక్యుమెంట్లు పరిశీలనలు జరిపి ప్రతిపాదించాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారులు మండల శ్రీనివాస్, సురేందర్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, ఆఫీస్ సూపరింటెండెంట్లు బయరాజ్, రమేష్ తదితరులున్నారు.

# సిఎం కెసిఆర్ పర్యటనలో పెద్దపల్లి ఎంపీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహారాష్ట్రలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతంలో భాగంగా బిఆర్ఎస్ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు రోజుల మహారాష్ట్ర పర్యటనలో భాగంగా అక్కడి వివిధ పుణ్యక్షేత్రాల సందర్శనలో భాగంగా రాష్ట్ర మంత్రులతో, సహచర ఎంపీలతో కలిసి బస్సులో పుణ్యక్షేత్రాల సందర్శనకు బయలు దేరగా, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మహిళా శిక్ష సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాజ్య సభ సభ్యుడు బండిపార్థసారథి, రవి చంద్ర ఉన్నట్లు తెలిపారు.

# వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

స్వచ్ఛతా పక్వాడా పక్షోత్సవాల సందర్భంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సెక్టార్ 3 సింగరేణి పాఠశాలలో మంగళవారం యైటింక్లయిన్‌కాలనీలోని అన్ని పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఓటూ జిఎం బచ్చ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించడం వల్ల విద్యార్థులు మంచి చదువులు చదివి గొప్ప ప్రయోజకులు అవుతారని, పాఠశాలల ఆవరణ పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ విద్యార్థి బాధ్యతగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం తెలిపిన మంత్రి కేటీఆర్

## - ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రమేష్‌బాబు



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి, బిఆర్ఎస్ పార్టీ మరో విజయానికి తన సంపూర్ణ సహకారాన్ని తెలిపిన మంత్రి కేటిఆర్‌కు ఎమ్మెల్యే రమేష్‌బాబు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం మంత్రి కేటిఆర్‌తో నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే రమేష్‌బాబు చర్చించారు. నియోజకవర్గంలో ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమాలను ఆగస్టు చివరిలోపు, కొత్త వాటిని జులై మాసంలో ప్రారంభం చేసుకోవడంపైన మంత్రి ఆదేశాలను ఇతర మంత్రులకు, జిల్లా కలెక్టర్‌తో స్వయంగా మాట్లాడి కట్టుదిట్టం చేశారు. వీటిలో ముంపు గ్రామాల సమస్య, కలికోట సూరమ్మ ఎత్తిపోతల పథకం, 5 కోట్లతో వివిధ పెండింగ్ రోడ్లు, (మంగలపల్లి రోడ్డు, ఈదు లింగంపేట్ బైపాస్ రోడ్డు, తక్కెళ్లపల్లి-మన్నెంగూడెం రోడ్డు, మల్యాలల లింకురోడ్డు), కోనరావుపేట మండలం మామిడిపలిల , బావుసాయిపేట-వెంకటరావుపేట మధ్య బ్రిడ్జిలు తాండ్రియాల్-గోవిందారం డబుల్ రోడ్డు, మోహనరావుపేట-దేశాయిపేట డబుల్ రోడ్డు, ప్రతి గ్రామానికి 30 లక్షల ఎస్‌డిఎఫ్‌లు ఉన్నాయి. జులై మాసంలో 4,800 డబుల్ బెడ్‌రూం ఇండ్లలో భాగంగా వేములవాడ పట్టణానికి 400 మందికి పట్టాలు, ఇళ్ల మరియు 800 మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్ల మొత్తం 1200 కుటుంబాలకు ఇంటి సమస్యను తీర్చాలని నిర్ణయించారు. సీఎం కేసీఆర్ దేశాల మేరకు 1100 దళితబంధును అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని మంత్రి కోరారు. త్వరలో 100 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, భూమిపూజలకు మంత్రి ఆమోదం తెలిపారు. వీటన్నింటితో పాటు సీఎం ఆదేశాలకు అనుగుణంగా వేములవాడ నియోజకవర్గంలో పార్టీని పటిష్టం చేసి ఎన్నికల్లో మరోసారి విజయానికి అన్ని కార్యక్రమాలు

# తొమ్మిదేళ్లుగా కుడి కాలువ పనులపై నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

## - టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం



**గంగాధర ప్రభాతవార్త:**
గంగాధర మండలంలో మదురనగర్ చౌరస్తాలో అసంపూర్తిగా ఉన్న కుడి కాలువ పనులను 9 ఏళ్ల గడుస్తున్న పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని టిపిసిసి అదికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. కుడి కాలువ పనులను వారు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. 2008లో ఆనాటి కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చొప్పదండి నియోజక వర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా ఎడమ, కుడి కాలువ నిర్మాణ పనులను శ్రీకారం చుట్టారాని అన్నారు. ఎల్లపల్లి ఎడమ కుడి కాలువ పనులు 90% కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే పూర్తయినాయని, కేవలం 10% పనులను పూర్తి చేయకుండా స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేస్తు న్నాడని అన్నారు. కమిషన్ తీసుకోవడంపై ఉన్న శ్రద్ద పనులపై లేదని అన్నారు. చొప్పదండి నియోజక వర్గాన్ని కొనసీమాగా మార్చుతానని ప్రగల్బాలు పలుకుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, గంగాధర మండలంలోని ఎగువ గ్రామాలు బోయినిపల్లి మండలంలోని గ్రామాలు ఎడారిగా ఎందుకు మారుతున్నాయో అన్నారు. వెంటనే నారాయణపూర్ ఎడమ కుడి కాలువల క్రింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించి పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నారాయణపూర్ కుడి, ఎడమ కాలువ పనులను పూర్తి చేయకుంటే గంగాధర, బోయినిపల్లి మండలాల రైతులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర, బోయినిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, జిల్లా కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అద్యక్షులు కొలిపాక స్వామి, మండల కిసాన్ సెల్ అద్యక్షులు బూర్గు గంగన్న, వీరేశం, సుద్దాల రాజశేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, తోట కరుణాకర్, దోర్నా ల శ్రీనివాస్ రెడ్డి, చిప్ప చక్రపాణి, రాచమల్ల భాస్కర్, కరీం, పెద్దొల్ల రాజేశం, ముచ్చె శంకర య్య, పుల్కం నర్సయ్య, మల్లేశం, దొమకొండ మహేష్, రమేష్, కొల ప్రభాకర్, వినోద్‌రెడ్డి, నాగేందర్ రెడ్డి, అంజిరెడ్డి, పొచమల్లు, మహేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# రామడుగులో బహుజన్ సంపర్క్ అభియాన్



**రామడుగు ప్రభాతవార్త:**
మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం 9 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మండల కేంద్రములో మంగళవారం మాజీ మంత్రి సుద్దాల దేవయ్య ఆద్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడి పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాబోయే రోజుల్లో బిజేపి పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. అనంతరం షానగర్ గ్రామంలో ఎంపిటిసి సభ్యురాలు కొత్త పద్మ వెంకటేష్ ఇంట్లో ప్రధాని నరేంద్రమోడి మేరా బూత్ సబ్సే మజ్బూత్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షులు ఒంటెల కర్ణాకర్ రెడ్డి, జాడి బాలారెడ్డి, చంటి జితేందర్, నాయకులు జిట్టవేణి అంజిబాబు, కట్ట రవీందర్, మదం ఎల్లయ్య, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాము, కారుపాకల అంజిబాబు, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, జయంత్, సింగసాని మల్లేశం, భరత్‌రాజు, ముని, శ్రీసాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు లక్ష పేరిట సర్కారు మరో మోసం

## - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిది దామెర సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త:**
దళిత బందు పేరుతో దళితులను మోసం చేసినట్లు బిసిలకు లక్ష రూపాయలు ఇస్తానని అ వర్గాలను మోసం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చూస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం ఒక ప్రకటనలో ఆరోపించారు. హుజురాబాద్ ఉప ఎన్నికలలో ఈటేల రాజేందర్ పై బిఆర్ఎస్ అభ్యర్థుని గెలిపించుకునేందుకు దళితుల ఓట్లకు గాలం వేసేందుకే కెసిఆర్ దళితబందు ప్రవేశపెట్టారనిఅన్నారు. ప్రతి పేద కుటుంబానికి పది లక్షలు ఇస్తానని చెప్పి కొందరికి మాత్రమే ఇచ్చారని పూర్తి స్థాయిలో దళితబందు అమలు చేయకుండానే ఇప్పుడు బిసి వర్గాలను మోసం చేసేందుకు అ వర్గాలకు లక్ష రూపాయల పేరిట లబ్ది పొందేందుకు కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. దళితబందు పేరుతో అధికార పార్టీ నేతలు పైరవిలు చేసి లక్షలు దండుకున్నారని ఈ విషయాన్ని సాక్షత్తూ కెసిఆర్ చెప్పారని గుర్తు చేశారు.

# రైతుబంధు నమోదుకు అవకాశం



**చొప్పదండి ప్రభాతవార్త:**
రైతులు రైతుబందు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తెలిపారు. రైతులకు జూన్ 16 లోపు కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుబుక్కులు ఉన్న రైతులు మాత్రమే జూలై 3వ తేదిలోగా రైతుబందుకు దరకాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు విధిగా పట్టాదారుపాసుబుక్కు ఆదార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్సు, విస్తరణ అధికారికి అందించాలని కోరారు. పిఎం కిసాన్ స్కీంలో ఈకెవైసి చేసుకోని రైతులు జూన్ చివరి వారం లోపు మీసేవలో చేసుకోవాలని కోరారు.

# పోస్టల్ బీమాపై అవగాహన



**చొప్పదండి ప్రభాతవార్త:**
అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పోస్టల్‌శాఖ అందిస్తున్న సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా బిపిఎం విష్ణు, ప్రమాదబీమా అవశ్యకత వాటి ప్రాముఖ్యత పై యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా కొందరూ యువకులు బీమా నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, పెద్దెల్లి అనిల్, సదానందం, వెంకటస్వామి, రమేష్, శ్రీనివాస్, చింటు, సాయి, హరీష్, నరేష్, రావణ్, గొలిపెల్లి చందు, తదితరులు పాల్గొన్నారు.

# 108 వాహనంలో పండంటి బిడ్డకు జన్మనిచ్చిన మహిళ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
హుజురాబాద్ నియోజకవర్గంలోని కమాలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన వక్కల హారిక 20 సంవత్సరాల మహిళ సోమవారం అర్దరాత్రి పురిటి నొప్పులతో బాధపడుతుండగా హుటాహుటిన 108 వాహనంలో శనిగరం నుండి హన్మకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తర లిస్తుండగా మార్గమద్యంలోనే సదరు మహిళకు నొప్పులు ఎక్కువ య్యాయని అంబులెన్సును పక్కకు ఈఆర్‌సిపి డాక్టర్ గోపి సూచనలతో సురక్షితంగా మహిళ పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు ఇద్దరు ఆరోగ్యంగా, క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది, కుటుంబీకులు తెలిపారు. అత్యవసరమైన సమయంలో స్పందించి డెలివరీ చేసిన సిబ్బందిని కుటుంబీకులు అభినందించారు. అనంతరం 108 సిబ్బంది సంజీవ్, ఖాద్రిలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

# వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో రాజన్నకు కోడెమొక్కు చెల్లింపు



వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ పట్టణంలోని బద్దిపోచమ్మ వీధికి చెందిన శ్రీరాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాజన్నకు కోడెమొక్కు చెల్లించారు. ఈ సందర్భంగా వ్యాపార సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతియేటా రాజన్నకు కోడెమొక్కు చెల్లించి బద్దిపోచమ్మ తల్లికి గొర్రె పిల్లలతో బోనం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వ్యాపారాలు చల్లగా ఉండి అందరూ బాగుండాలని రాజేశ్వరస్వామివారిని, బద్దిపోచమ్మతల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాప రామకృష్ణ, యెల్ల పోశెట్టి, పిన్నింటి హన్మాండ్లు, కాసారపు లక్ష్మణ్, నాగుల చంద్రశేఖర్, ఆడెపు శ్రీనివాస్, చాడ రమేష్, వంగల శ్రీధర్, కోడూరి రాజమౌళి, మామిళ్ల సత్తయ్య, దొంతు నవీన్, దయ్యాల శ్రీనివాస్, హెగ్గెస్ సత్యంరావు, బెండ్రం తిరుపతిరెడ్డి, కూర దేవయ్య, చేని ఎల్లపతి, ఐతం శంకర్, మంత్రి రమేష్, బొడ్ల రమేష్, వాయిస్ గణేష్, రంగు మల్లయ్య, కత్తురోజు జ్ఞానేశ్వర్, దూస మల్లేశం, వ్యాపార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పెంచిన జీతాలను ఇవ్వాలి

- కడారి రాములు



వేములవాడటౌన్, ప్రభాతవార్త :
పెంచిన జీతాలను ఇవ్వకుంటే కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. కార్మికులకు పెంచిన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల పెంచిన జీతాన్ని గత కొద్దిరోజులుగా కార్మికులకు రావడం లేదని, పెంచిన జీతాలను ఎందుకు నిలిపివేశారో చెప్పాలన్నారు. పెంచినత జీతాలను వెంటనే ఇవ్వాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టి, నర్సయ్య, అజయ్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్ల పాలనపై ప్రజలకు అవగాహన



తంగళపల్లి, ప్రభాతవార్త :
మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామంలో ప్రధాని మోదీ 9 ఏళ్ల సుపరిపాలనపై సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలపై బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంచుతూ 9090902024 కు మిస్డ్ కాల్ ఇప్పించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మంచికట్ల ప్రసాద్, వేముల కిషన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం



వేములవాడ, ప్రభాతవార్త :
ఆర్టీసీ ఎండీ విసి సజ్జనార్ ఆదేశాల మేరకు వేములవాడ ఆర్టీసీ డిపోలో మేనేజర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 20 మంది ఆర్టీసీ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్ నారాయణ, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ నరహరి, పిఆర్‌వో శ్రీనివాస్ యాదవ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద మంగళవారం ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రివారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సిరిసిల్ల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుమ్ము అంజయ్య, పంచాయతీ కార్యదర్శి సందీప్ ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## వెంకన్న ఆలయానికే కన్నం వేసిన గనులు

రెండు ఆలయాలలో 12లక్షల దోపిడి

హుజూరాబాద్, జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదు



జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కలియుగంలో దొంగలకు కూడా దేవుడు వరమిస్తున్నాడు. విలాసవంతమైన జీవితాలు గడుపుతున్న వ్యక్తులు సులభ సాధ్యంగా డబ్బు సంపాదించి జల్సాలు చేసేందుకు అలవాటు పడ్డవారు. ఏకంగా ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆలయానికే కన్నం వేసి సుమారు 12లక్షల సొత్తు ఎత్తికెళ్లిన సంఘటన హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది.

పూర్తి వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు కొద్ది దూరంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగలు తాళాలు పగలగొట్టి ఆలయంలోని మూల విరాట్, ఉత్సవ విగ్రహాల మీద ఉన్న సుమారు 10తులాల బంగారు పుస్తలు, ఇతర ఆభరణాలతో హుండి పగులగొట్టి అందులో ఉన్న సొమ్మును ఎత్తుకెళ్లారు. ఇదిలా ఉండగా ఏకకాలంలో హుజూరాబాద్ కేసి క్యాంపులోని డిఎస్పి కార్యాలయానికి కూతవేటులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ తలుపుల తాళాలు పగులగొట్టి సుమారు 11తులాల బంగారు అభరణాలు, హుండిలోని 2లక్షల రూపాయల మేర ఎత్తికెళ్లినట్లు ఆలయ ప్రధాన పూజారి నందు హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, జమ్మికుంట వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు జమ్మికుంట సిఐ బి రమేష్ వేలు ముద్రల నిపుణులు, డాగ్ స్క్వాడ్ ఆలయానికి చేరుకుని అన్ని కోణాల నుండి ఆధారాలను సేకరించారు. హుజూరాబాద్ సిఐ బొల్లం రమేష్, డాగ్ స్క్వాడ్, వేలు ముద్ర నిపుణులు ఆలయంలో సేకరించారు. జమ్మికుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో సీసీ కెమెరాలు లేకపోవడం దురదృష్టం కాగా, హుజూరాబాద్ దేవాలయంలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికి దొంగలు దృశ్యాలను రికార్డు చేసే డిబిఆర్‌ను దొంగలు వారి వెంట ఎత్తుకెళ్ళారు. డిసిపి కార్యాలయం సమీపంలో ఉన్న ఆలయానికి రక్షణ లేకపోగా, జమ్మికుంట పట్టణంలో వారసంతలో పదుల సంఖ్యలో సెల్‌ఫోన్‌లను కొట్టివేయడం, మార్కెట్ దారిలో ఉన్న ఒక ఇంటి నుండి తాళాలు పగలకొట్టి 6లక్షల రూపాయలు ఎత్తుకెళ్లడం అనేక సంఘటనలు జరుగుతున్నప్పటికి హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసుల పెట్రోలింగ్ తగ్గిపోయిందని, రాత్రి వేళలో పోలీసులు అనుమానాస్పద ప్రాంతాలలో నిఘా పెట్టకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని జమ్మికుంట, హుజూరాబాద్ పట్టణాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. స్థానిక దొంగల పనా...? బయటి ప్రాంతాల నుండి వచ్చిన దొంగలా పోలీసులు చేదించవల్సి ఉంది. పటిష్టమైన తలుపులు, ఇనుప కంచె ఉన్న ఆలయాలలోనే దోపిడి జరిగితే ఇక సామాన్య ప్రజల ఇళ్లలో పరిస్థితి ఎందని ప్రజలు ఆందోళనలు వ్యక్తం

## గాయత్రిమాత మందిర నిర్మాణానికి ఎన్నారై తోట రామ్ కుమార్ లక్ష విరాళం



వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ పట్టణంలోని గాయత్రిమాత మందిరానికి ప్రముఖ ఎన్నారై, డాక్టర్ తోట రాంకుమార్ లక్ష రూపాయలు విరాళం అందజేశారు. గాయత్రిమాత ఆలయం చైర్మన్‌గా కొనసాగుతున్న గతంలోనూ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన డాక్టర్ తోట రాం కుమార్ మరికొన్ని నిధులను అవసరం ఉన్నాయని ఆలయ ప్రతినిధులు కోరడంతో మంగళవారం నాడు మరో లక్ష రూపాయలు విరాళం అందజేశారు. అడగగానే అదనంగా లక్ష రూపాయలు విరాళం అందజేసిన తోట రాంకుమార్‌కు ఆలయ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు ముప్పిడి అహల్య, నునుగొండ అమృత, బూరుగు అరుణ, బింగి రాజేశ్వరి, ననుగుల లింబాద్రి, విక్కుర్తి శంకరయ్య, ననుగుల భాస్కర్, కముటాల వేణు, గోపు బాలరాజు, ఉప్పుల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం సేవించి పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

- రిమాండ్‌కు తరలించిన పట్టణ సిఐ వెంకటేష్



వేములవాడటౌన్, ప్రభాతవార్త :
అతిగా మద్యం సేవించి పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సిఐ వెంకటేష్ తెలిపారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాల తనిఖీ సమయంలో అతిగా మద్యం సేవించి అటువైపు వస్తున్న చందుర్తి మండలానికి చెందిన దండుగుల రెడ్డి, గొట్టెల గట్టయ్య పోలీసులపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా చేయి చేసుకోవడంతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వెల్లడించారు.

# విద్యార్థుల ఆర్థిక విద్యప అవగాహన పెంపొందించుకోవాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

విద్యార్థులు తమ విద్యార్థి దశనుండి ఆర్థిక క్రమ శిక్షణ కలిగి ఉండాలని అందుకు వారు పాఠశాల స్థాయి నుండి అవగాహన పెంపొందించుకోవాలని ఎంపిడివో రామ్మోహనాచారి అన్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఆర్థిక విద్యపై మంగళవారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్విజ్ పోటీల్లో తారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంబాడి మోహిత్,సుద్దాల మిథిలేష్‌లు,ప్రథమ స్థానంలో నిలువగా వీరికి 5000 రూపాయలు నగదు అందజేయడం జరిగింది. మిర్జంపేట జెడ్‌పిహెచ్‌సీ చైతన్య శ్రీ చరణ్‌లు ద్వితీయ స్థాయంలో,నిలువగా వీరికి 4000 రూపాయల నగదు అందజేయడం జరిగింది. జెడ్‌పిహెచ్‌ఎస్ వెన్నంపల్లి కి చెందిన రష్మిత్త,రాంచరణ్‌లు,తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి మూడు వేల రూపాయలు నగదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య,ప్రధానోపాధ్యయులు



రమేష్,సుదర్శన్ గైడ్ టీచర్లు పైడిపల్లి చంద్రమోహన్,కరుణాకర్,రవిందర్‌తో పాటు ఆర్‌బిటి ప్రతినిధి వరుణ్ కుమార్,ఇన్విజిలేటర్ కిరణ్, కుమార్,ఉపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య,మహేందర్,రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మారే ప్రవీణ్‌రెడ్డి నీకు ఎమ్మెల్యేపై మాట్లాడే అర్హత ఉందా

**ఒడితెల సతీష్ కుమార్ చేసిన అభివృద్దే హ్యాట్రిక్ విజయం ఖాయం**

**నిఖార్సైన లీడర్ కాబట్టే రెండు సార్లు గెలుపొందినది విజయం కాదా**

చిగురుమామిడి, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజక వర్గ అభివృద్ధి ప్రధాత, రెండు సార్లు అత్యధిక మెజారిటీ, ప్రజామోధంతో గెలిచిన ఒడితెల సతీష్‌కుమార్‌ను, స్వార్థంతో పార్టీలు మారి, రంగులు మార్చే కాంగ్రెస్ పార్టీ నాయకుడు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి లోకల్, నాన్‌లోకల్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు అని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో జీవి మాట్లాడుతూ సతీష్‌కుమార్ చేసిన, చేస్తున్న, చేయబోతున్న అభివృద్ధి పనులు చూసే కదా నియోజక వర్గ ప్రజలు రెండు సార్లు పట్టం కట్టిన విషయం మీ కంటికి కనిపించడం లేదా ? ముచ్చటగా మూడో సారీ విజయం పొంది హ్యాట్రిక్ సాధించబోతున్న ఒడితెల సతీష్‌కుమార్ మీద స్థానికం, స్థానికేతరం అని మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి ఉందా అని హెచ్చరించారు. మీది బలమైన జాతీయ పార్టీ అయినప్పుడు, మీరు ప్రజాకర్షక లీడర్ అయినప్పుడు సతీష్‌కుమార్ పై నిలబడి ఎందుకు ఓడిపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్కసారి మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాన్‌లోకల్‌గా నిలబడి గెలిచిన చరిత్రను స్మరించుకోండి. ప్రవీణ్‌రెడ్డి గారు మీరు కాంగ్రెస్ పార్టీని వీడి ఏ పార్టీలోకి పోయారు, తిరిగి మళ్ళీ ఏ పార్టీలోకి వెళ్ళారో ఆత్మ విమర్శ చేసుకోవాలి. అధికారం కోసం రంగులు మార్చే ఊసరవెల్లి మీరు కాదా ? మీకు నియోజక వర్గంలో సతీష్‌కుమార్ చేసిన అభివృద్ధి కనిపించడం లేదా ? అసలు మీకు కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందో లేదో కనుక్కోండి. ఎందుకంటే ఒక్క పార్టీలో



స్థిరంగా ఉండని మీరు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించడం హాస్యాస్పదం. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను మరో సారి గెలిపించడం ఖాయమని జీవి రామకృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఫ్యాక్స్ చైర్మన్ రమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, రైసస జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, రామోజు కృష్ణమాచారి, ఆకవరంమఠం శివప్రసాద్, సర్పంచ్‌లు బెజ్జంకి లక్ష్మన్, బోయిని శ్రీనివాస్, సన్నీల్ల వెంకటేశం, సుద్దాల ప్రవీన్, ఎంపిటీసీ మిట్టపల్లి మల్లేశం, మంకు శ్రీనివాస్‌రెడ్డి, అన్నాండ్ల సత్యనారాయణ, ముక్కెర సదానందం, ఎస్‌కే సిరాజ్, బెజ్జంకి రాంబాబు, సర్వర్‌పాషా, బోయిని మనోజ్, పిల్లి వేణు, బోయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

క్విజ్ పోటీలలో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన ఫైనాన్స్ లిటరసీ పోటీలు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించినర పోటీలలో మండలంలోని 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వహించిన ఇట్టి పోటీలలో ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినిలు వైష్ణవి, అక్షయలు ప్రథమ స్థానంలో నిలిచి ఐదు వేల క్యాష్ ప్రైస్‌ను గెలుచుకుని జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి ఎంపిక కావడానికి విద్యార్థులకు శిక్షణ అందించిన ఉపాధ్యాయులు రేణుక, ప్రిన్సిపాల్ బొంది రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ అబ్దుల్ రహీం మరియు ఉపాధ్యాయ బృందానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# పివి జయంతి వేడుకలను జయప్రదం చేయండి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

నేడు కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఉదయం 9గంటలకు నిర్వహించే పివి నర్సింహా రావు జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన వేములవాడ చంద్రయ్య అనే రైతుకు చెందిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మంగళవారం మృతి చెందింది. కాగా పశుగ్రాసం మేస్తున్న గేదె విద్యుత్ స్థంభంను తాకగా విద్యుత్ షాక్‌తో మృతి చెందగా దాని విలువ సుమారు 70వేల విలువ ఉంటుందని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

# పాలకుర్తి ప్రెస్‌భవన్‌పై తప్పుడు ఆరోపణలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి ప్రెస్‌భవన్‌పై బసంతనగర్‌కు చెందిన బిఆర్ఎస్ వ్యక్తి ముత్యం అనిల్ గౌడ్ చేసిన ఆరోపణలు అర్థరహితమని, కేవలం తన తప్పును కప్పి పుచ్చుకోవడానికి చేసిన ఆరోపణలని బిజెపి మండల అధ్యక్షుడు పత్తి సంజీవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముత్ యం అనిల్ గౌడ్, అతని సోదరుల వ్యవహార శైలి మండలంలో అందరికీ తెలుసునని అన్నారు. వీరు చేసే ప్రతీ పని, చేసే దందాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన ఆరోపించారు. తమ తప్పులను కప్పి పుచ్చుకోవడానికే ముత్ యం అనిల్ క్లబ్ సభ్యులపైన నిరాధారమైన ఆరోపణలు చేశాడని పత్తి సంజీవ్ దుయ్యబట్టారు. మీడియా మిత్రులను చంపుతానని బెదిరించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అతని మట్టి దందాలపై ఒక పత్రికలో ప్రచూరించినందుకు జీర్ణించుకోలేక ఈ తప్పుడు ఆరోపణలకు దిగాడని పత్తి సంజీవ్ ఆరోపించారు. తన పద్ధతిని మార్చుకోవాలని పత్తి సంజీవ్ పేర్కొన్నారు.

# సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్) కోసం అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి సంక్షేమ శాఖ, బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం పెద్దపల్లి జిల్లాలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి డిగ్రీ పాసైన అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో జులై 10లోగా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, జులై 16న ఆన్‌లైన్ పరీక్ష స్క్రీనింగ్ నిర్వహించి, జులై 21న పరీక్షా ఫలితాలను విడుదల చేసి, శిక్షణా తరగతులు 2023 జులై 31 నుంచి 2024 ఏప్రిల్ 30 వరకు బిసి స్టడీ సర్కిల్, ఉస్మానియా యూనివర్శిటీ సెంటర్, ఓయు క్యాంపస్‌తార్నాక హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్లతో ఆన్‌లైన్‌లో ఆప్లై చేసుకోవాలని, ఇతర వివరాలకు 040 27077929, 7780359322 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

# యుపిఎస్‌సి-సిఎస్ఎటి 2024 పరీక్ష కోసం మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ హైదరాబాద్ ద్వారా యుపిఎస్‌సి-సిఎస్ఎటి 2024 పరీక్ష కోసం 2023-24 విద్యా సంవత్సరంలో 100 మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను అందించనున్నట్లు, అర్హులైన మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరిలలో వికలాంగులకు 3శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని సాధారణ, ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా జులై 13లోగా దరఖాస్తు చేయాలని, స్క్రీనింగ్ టెస్ట్ జులై 23న ఉదయం 10గంట లనుంచి 12 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వహించబడుతుందని, అర్హులైన, ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ఆన్‌లైన్‌లో ఈ మెయిల్‌లో, ఫోన్ నెంబర్ 040-23236122లో పనిరోజుల్లో సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉచితంగా కంది విత్తనాల పంపిణీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని గుండారం రైతు వేదిక వద్ద మంగళవారం ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్, వ్యవసాయ అధికారి ప్రమోద్ చేతుల మీదుగా ఈ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ సీడ్స్ ఆఫీసర్ యశ్వంత్, గ్రామ రైతు బంధు కో ఆర్డినేటర్ శంకర్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు వై.శ్రీనివాస్, ఎ.సురేష్ తదితరులున్నారు.

## సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవ్వాలి...

*- బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి.*

*తిమ్మాపూర్, జూన్ 27 ప్రభాతవార్త*

పోలింగ్ బూత్‌లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరయ్యేలా పనులు చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరచారి పేర్కొన్నారు.పోలింగ్ బూత్ వారిగా పటిష్టపరిచే క్రమంలో భాగంగా మద్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం మేరా బూత్ సబ్సే మజ్బూత్‌అనే కార్యక్రమంలో పాల్గోన్న సందర్బంగా టీవిలో ప్రసారమైన కార్యక్రమాన్ని మండలంలోని కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్బంగా మండల ఇన్‌చార్జిగా హజరైనభాస్కర్ మాట్లాడుతూ ప్రజలలో ఉండే సంబందాలతోనే పార్టీ అభివృద్ది జరుగుతుందని అన్నారు.జాతీయ,రాష్ట్ర పార్టీల సూచనలకు అనుగుణంగా బూత్ అద్యక్షులు వ్యవహరించి బూత్ స్దాయిలో విస్తరించాలని కోరారు.బూత్ కమీటి నాయకుల పనితీరుతోనే అధికారంలోకి వస్తామని అందుకే ప్రతి బూత్ కార్యకర్త శక్తి వంచనలేకుంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,జిల్లా ఈసీసభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య,ఉపాద్యక్షులు పబ్బ తిరుపతి,బోనాల వెంకటేశ్,వేల్పుల రవిందర్ యాదవ్,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,ఎల్కపల్లి స్వామీ,బోనాలమోహన్,చింతల సంపత్ రెడ్డి ,పాశం వెంకటయ్య తదితరులు పాల్గోన్నారు.

## వ్యక్తి అద్యశ్యం

*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన చిట్యాల ఉపేందర్(27) అదృశ్యమైనట్లు మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు తెలిపారు. ఈనెల 19న ఇంటి నుంచి వెళ్లిన ఉపేందర్ ఇంత వరకు ఇంటికి రాలేదని, అ చూకీ తెలిసిన వారు సెల్: 9966198983, 9502481575లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు కోరారు.

## శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి: సిఐ రాఘవేందర్



*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

ఈనెల 29న బక్రీద్ పండుగను ముస్లీంలు శాంతియుతంగా జరుపుకోవాలని మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ముస్లీం మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ గురువారం హిందువులకు తొలి ఏకాదశి, ముస్లీంలకు బక్రీద్ పర్వదినం కలిసి వచ్చినందున స్నేహపూర్వక వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. మతసామ రస్యం దెబ్బతీసే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ నర్సింహ్మారావు, ఎస్ఐలు కృష్ణయ్య, శ్రీనునాయక్, సైదిరెడ్డి, శివతేజ పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై కేసు నమోదు

*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మహిళను మోసగించిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై మంగళవారం టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సిఐ నర్సింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని బంగారుగడ్డకు చెందిన భార్గవి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మంగళ, పాండునాయక్‌లు నమ్మించారు. యువతి నుంచి రూ.2లక్షల నగదు తీసుకున్నారు. డబ్బులు ఇచ్చి నాలుగు నెలలు గడిచినప్పటికీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో భార్గవి తనను మోసం చేశారని గ్రహించి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారించిన పోలీసులు మంగళ, పాండునాయక్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచాలి

*నెక్కొండ, జూన్ 27, ప్రభాతవార్త*

నెక్కొండలోని ప్రభుత్వ భూములు సర్వే నెంబర్ 436, 32లలో గల భూములను రక్షించి పేదలకు పంచాలని నెకొనంకడ మండల ఆర్ఐ నరేందర్‌కు వినతిపత్రం అందించారు. కబ్జాదారులు పేదలు వేసుకున్న గుడిసె వాసులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు.

## లబ్దిదారుల ఇళ్ళ స్దలాలను పరిశీలించిన ట్రైనీ కలక్టర్




*నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

ఇటీవల ప్రభుత్వం మూటాపురం, సదాశివపురం గ్రామాలలో పంపిణీ చేసిన ఇళ్ళ స్దలాలను మంగళవారం ట్రైనీ కలక్టర్ రాధికగుప్తా పరిశీలించారు. లబ్దిదారుల ఇళ్ళకు ఆమె వెళ్ళి వారి ఆర్దిక స్దితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఆరై మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

## భట్టికి గట్టిగా స్వాగతం పలకాలి

*ఖమ్మం (రూరల్), జూన్ 27, ప్రభాతవార్త :*



సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలకాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సూర్యాపేట జిల్లా నుంచి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బుదశారం పాలేరు నియోజకవర్గంలోకి అడుగు పెట్టనుందన్నారు. 4మండలాల్లోని కాంగ్రెరస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలి



*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

పూటకో పార్టీ రోజుకో పార్టీ మారే నాయకులు తయారయ్యారని, ప్రజా సంక్షేమాన్ని మరిచి సొంత స్వలాభం, స్వార్థం కోసం పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అరోపించారు. మంగళవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ గందరగోళం నెలకొందని, ప్రజలు అయోమయంలో ఉన్నారని చెప్పారు. పార్టీల నాయకుల తీరు అసహించుకునేరీతిలో ఉందని విమర్శించారు. సొత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారు తప్ప ప్రజా ప్రయోజనాలు లేవని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని చెప్పారు. అధికారంలోకి వచ్చి ప్రజల సొమ్మును దోచుకునేందుకు అవినీతి అక్రమాలకు పాల్పడినందుకు రాజకీయ పార్టీల నాయకుడు వ్యవహరిస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై మాట్లాడే నాయకులు కరువైయ్యారని, విధానాలపై మాట్లాడేది కేవలం వామపక్షాలేనన్నారు. వామపక్షాల ప్రతినిధులు చట్టసభలో ఉంటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజలు ఈ విషయాలను గుర్తుంచుకొని ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎంచుకోవాలని, విధానాలపై పనిచేసే వారిని చట్ట సభలకు పంపించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, మంగారెడ్డి, రాంమూర్తి, ఆండు, రామచంద్రు, కోటిరెడ్డి, రామారావు, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యార్ధులకు నగదు, ప్రశంసాపత్రం అందజేత

*మిర్యాలగూడ రూరల్, జూన్ 27 ప్రభాతవార్త*



అర్థిక అక్షరాస్యత అనే అంశంపై రిజ్వర్ బ్యాంక్ అఫ్ ఇండియా మిర్యాలగూడ మండలకేంద్రంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అక్షర, ఎస్‌కె ట్రైసన్ ప్రథమబహుమతి సాధించారు. ప్రథమ బహుమతి రూ.5వేలు నగదు, ప్రశంసాపత్రాన్ని నల్లగొండ జిల్లా నాబార్డ్ అధికారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, కోల శ్రీనివాస్, బకాల్‌వాడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రహీం, గోపారపు రాజు పాల్గొన్నారు.




## తెలుగుదేశం అవకాశం ఇస్తే పాలేరు నుంచి పోటీ చేస్తా:నూక

*నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*



తెలుగుదేశం పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని టిటిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు వెల్లడించారు. ఈ మేరకు టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను మంగళవారం హైదరాబాద్ లోని ఎన్‌టిఆర్ భవన్ నందు టిటిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు పలువురు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కల్సి వెళ్ళి వినతిపత్రంతో పాటు తన బయోడాటను సమర్పించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని భైరవునిపల్లి గ్రామంకు చెందిన నూక హనుమంతరావు 1982 తెలుగుదేశం ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నందు గ్రామ, మండల, జిల్లా స్దాయిలో పలు పార్టీ పదవులను ఆయన అత్యంత సమర్దవంతంగా నిర్వహించారు. సౌమ్యుడు, మంచివాడుగా పేరొందిన నూక హనుమంతరావు యాదవ సామాజిక వర్గంకు చెందినవారు. పాలేరు అసెంబ్లీ స్దానం నుంచి పోటీ చేయాలని తనకు ఆసక్తిగా ఉందని ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆధేశించి ఒక్క అవకాశం స్దానికుడినైన తనకు కల్పించి పార్టీ బిఫామ్ ఇచ్చినట్లయితలే పాలేరు అసెంబ్లీ స్దానం నుంచి పోటీకి సిద్దంగా ఉన్నట్లు ఆయన స్దానిక 'ప్రభాతవార్త'కు తెలిపారు. టిటిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావుకు మద్దతుగాహైదరాబాద్ వెళ్ళి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను కల్సిన వారిలో నేలకొండపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గుండు శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌కే.నాగుల్‌మీరా, వీసం శ్రీనివాసరావు, ఏ.వీరబాబు, ఏ.నాగరాజు తదితరులు ఉన్నారు.

## కాంగ్రేస్‌తోనే ఇందిరమ్మ రాజ్యం సిద్దిస్తుంది



*నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఇందిరమ్మ రాజ్యం సిద్దిస్తుందని కాంగ్రేస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్ వెల్లడించారు. పీపుల్‌మార్చ్ పాదయాత్ర చేస్తూ ఈ నెల 29వ తేదీన ఖమ్మం జిల్లాలోకి అడుగుపెడుతున్న సిఎల్సీనేత మల్లు భట్టివిక్రమార్కకు ఘనస్వాగతం పలకాలని పిలుపు నిచ్చారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావాలని చెప్పారు. గురువారం జిల్లా సరిహద్దులలోని కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం గ్రామానికి సాయంత్రం నాలుగు గంటలకు భట్టి విక్రమార్క్ వస్తారని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో తరలి వెళ్ళి ఘనంగా స్వాగతం పలకాలనికోరారు. జూలై 2వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే పీపుల్స్‌మార్చ్ ముగింపు బహిరంగసభను విజయవంతం చేయాలని, ఈ బహిరంగసభకు ఏఐసిసి నాయకులు రాహుల్‌గాంధీ, ఇతర ముఖ్యనాయకులు హజరౌతారని ఆయన చెప్పారు. ఈ బహిరంగసభకు కాంగ్రేస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, భూక్య చిన్ననాయక్, అంజయ్య, పగిడికత్తుల సుదర్శన్, యువజన కాంగ్రేస్ నాయకులు పగిడిమర్రి అజయ్, యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాధ్, మార్తి కోటి, భద్రయ్య, రాంబాబు, పెద్దపాక ముత్తయ్య, వంగూరి బాలాజీ, ధరావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె, పట్టణ పారిశుద్ధ్యానికి వారధులు, పారిశుద్ధ్య కార్మికులు

**- ప్రతి మాసం గ్రామ, క్లస్టర్, వార్డు, మండల మున్సిపల్ కేంద్రాలలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయాలి**
**- పారిశుద్ధ్య కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలి**
**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** మన పల్లెలు, పట్టణాలు పరిశుభ్రంగా పరుడవిల్లుతూ ఉన్నాయంటే అందుకు కారణం పారిశుద్ధ్య కార్మికులు, నిరంతరం తమను, తమ కుటుంబమును పట్టించుకోకుండా, తమ విధులకు ప్రాధాన్యం ఇస్తూ మనందరికి పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్యకర పరిస్థితులు కల్పిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు నిజంగా కనిపించే దేవతలు, వారిని గౌరవించడం, వారికి రక్షణ కల్పించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. యూనిసెఫ్ ఆధ్వర్యంలో జిల్లాలో రెండు రోజులుగా జరుగుతున్న పారిశుద్ధ్య కార్మికుల రక్షణ – గౌరవం అనే శిక్షణ సమావేశమునకు ముఖ్యఅతిథిగా మంగళవారం జిల్లా కలెక్టర్ హాజరై శిక్షితులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మన రక్షణకు, మన ఆరోగ్యానికి, మన మనుగడకు మంచి వాతావరణాన్ని కలుగజేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కరీంనగర్‌తోపాటు ఆదిలాబాద్, భద్రాద్రికొత్తగూడెం, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు చెందిన 65 మంది మున్సిపల్, మెప్మా గ్రామీణ అభివృద్ధి శాఖల ఉద్యోగులకు మాస్టర్ ట్రైనర్స్‌గా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో, జాతీయ స్థాయిలో జరిగిన మాస్టర్ ట్రైనింగ్ శిక్షణలో, శిక్షణ పొందిన సుశిక్షితులైన శిక్షకుల ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని మైత్రి హోటల్లో విజయవంతంగా ముగిసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, శిక్షితులను వివిధ అంశాలలో శిక్షణ పొందిన అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి మాసం గ్రామ, క్లస్టర్, వార్డు, మండల, మున్సిపల్ కేంద్రాలలో తప్పనిసరిగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహింపజేయాలని సూచించారు. అందరూ పారిశుద్ధ్య కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. వీరికి చట్టపరంగా కల్పించవలసిన అన్ని సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు పనికి తగ్గ వేతనం పొంది, కుటుంబంతో ఆరోగ్యంగా, ఆనందంగా ఉన్నవాడు, మనందరం వీరికి న్యాయం చేసిన వారమవుతామని తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్యకర విషయాలు, ప్రభుత్వపరంగా చేపట్టవలసిన కార్యక్రమాలు, పాటింప చేయవలసిన నియమాలు, రోడ్లు ఊడ్చేవారు, మురికి కాలువలు తీసేవారు, చెత్తను వేరు చేసేవారు, సామాజిక మరుగుదొడ్డు శుభ్రం చేసేవారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్(వాహనాలు) వద్ద పనిచేసేవారు, ఇలా 5 కేటగిరిలో పారిశుద్ధ్య కార్మికులను విభజించి, ఆయా పనులు చేసేవారు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, పనిచోట ఎలాంటి వసతులు ఉండాలి తదితర విషయాలను శిక్షణ కార్యక్రమంలో వివరించడాం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ జువేరియా, రిసోర్స్ పర్సన్లు శ్రావ్య, భాను ప్రకాష్, డాక్టర్ వెంకటేష్, కాళేశ్వర్, ఎస్‌బిఎం రమేష్, వేణు, కళ్యాణి, తాళ్ల వెంకటేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు పక్కా ప్రణాళిక చేసుకోవాలి

**- చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి**
**- జిల్లా విద్యాశాఖాధికారి సి.హెచ్.వివిఎస్ జనార్దన్‌రావు**



**చొప్పదండి ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులు పక్కా ప్రణాళికను ఇప్పటినుండే ఏర్పాటు చేసుకుని విద్యను కొనసాగించాలని జిల్లా విద్యాశాఖాధికారి సి.హెచ్.వివిఎస్ జనార్దన్‌రావు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు మిగిలిన రంగాలలో కూడా రాణించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాలకు హాజరుకాని విద్యార్థులకు ఫోన్ చేసి హాజరు అయ్యేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను స్వయంగా అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ నిర్వహించిన మండల స్థాయి పోటీలలో విజేతగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. సిఎం కప్పులో బాక్సింగ్‌లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన శేఖర్, ద్వితీయ స్థానం సాదించిన వైష్ణవిలను అభినందించారు. మండలస్థాయిలో నిర్వహించిన పోటీలలో ప్రథమ స్థానం సాధించిన సిరిపురం సంతోష్, వడ్డెపల్లి అశ్విత్‌కుమార్ నుఅభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. కరుణ, జిల్లా సెక్టోరియల్ అధికారి అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్, మండల నోడల్ అధికారి జయరాజ్, ఉపాధ్యాయులు రబీయా, నాగభూషణం పాల్గొన్నారు.

# విద్యార్థినులు స్వీయ రక్షణ విధానాలు నేర్చుకోవాలి

**- మహిళల రక్షణ జిల్లా పోలీస్ శాఖ అధిక ప్రాధన్యం**
**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** మహిళల రక్షణ ప్రధాన ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో ఆపరేషన్ జ్వాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అని జిల్లా పోలీస్ అధికారి అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శివనగర్,గీతనగర్ పాఠశాలలో ఆపరేషన్ జ్వాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి అఖిల్ మహాజన్ గీతనగర్ పాఠశాలలో హాజరయ్యారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ విద్యార్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని 113 పాఠశాలలోని మహిళ విద్యార్దినిలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత రోజులో మహిళలకు స్వీయ రక్షణ చాలా అవసరమని అందుకే స్పెల్ డిపెన్స్ ఉపయోగపడుతుందని అన్నారు. ఆకతాయిల బారి నుండే కాకుండా చైన్ స్నాచింగ్,మహిళలపై లైగింక దాడులు జరిగే క్రమంలో వారిని సమర్ధవంతంగా తిపికోట్టడంలో ఉపయోగపడుతుందని అన్నారు.తెలంగాణ పోలీస్ మహిళ విద్యార్థినీల భద్రత వారి రక్షణ కోసం నిరతంరం పని చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థినీకలు ఎలాంటి వేదింపులకు గురైన నిర్భయంగా ముందుకు వచ్చి జిల్లా షీటీం డయల్ 100 కి సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాకారి రమేష్, పట్టన సిఐ అనిల్ కుమార్,ఉపేందర్, ప్రధానోపాధ్యాయిలు భాగ్యరేఖ, జిసిడివో పద్మజ, శ్రీకాంత్, రమేష్, రాజు, మాస్టర్ మన్నాన్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఏనుగు మనోహర్‌రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటిఆర్‌ను వేములవాడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి కలిశారు. మంగళవారం హైదరాబాదులోని సచివాలయంలో మంత్రి కేటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించారు.

# ఖరీఫ్ రైస్ డెలివరీ వెంటనే ప్రారంభించాలి

**- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఖరీఫ్ పంటకు సంబంధించిన రెస్ డెలివరిని వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ సిఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేరకు నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని, వానాకాలం పంటకు సంబంధించి పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. 2022-23 వానాకాలం రైస్ డెలీవరి సంబంధించి జిల్లాలో 135 రైస్ మిల్లులు ఇప్పటి వరకు మిల్లింగ్ ప్రారంభించలేదని, సదరు రైస్ మిల్లులలో వెంటనే మిల్లింగ్ ప్రారంభించి, జులై ఒకటో తారీఖు నుంచి రైస్ డెలివరీ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎఫ్‌సిఐ వద్ద ఏమైనా సమస్య ఉన్న పక్షంలో పరిష్కరిస్తామని, రైస్ మిల్లలర్లు వెంటనే మిల్లింగ్ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లర్లు సైతం నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రెస్ డెలివరీ చేయాలని సూచించారు. జిల్లాలో వానాకాలం పంటకు సంబంధించి ఇప్పటి వరకు మిల్లింగ్ ప్రారంభించని రైస్ మిల్లర్లతో మిల్లుల వారీగా చర్చిస్తూ త్వరితగతిన ప్రారంభించి రైస్ డెలివరీ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డి ప్రభాకర్, జిల్లా పౌరసరఫరాల అధికారి తోట వెంకటేష్, డిప్యూటీ తహాశీల్దార్‌లు, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రజలకు మరింత దగ్గరవ్వండి

**- బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సమాజిక సేవలో ముందుండాలి**
**- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ బోయినపల్లి ప్రవీణ్‌రావు**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ పరిధిలో ప్రజలకు మరింత దగ్గరవ్వాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో బూత్ కమిటీ బాధ్యులందరూ ముందుండాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారని బీజేపీ కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ పోలింగ్ బూత్ బాధ్యులకు దిశా నిర్దేశం చేయడానికి మంగళవారం రోజున మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్‌లో ఏర్పాటు చేసిన మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమం సందర్భంగా ప్రధాని మోడీ ప్రసంగాన్ని కరీంనగర్‌లో బీజేపీ శ్రేణులు ప్రత్యేక ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ప్రధాని మోడీ పోలింగ్ బూత్ కమిటీకి చేసిన సూచనలు దిశా నిర్దేశాన్ని వివరిస్తూ మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర పార్టీల సూచనలకు అనుగుణంగా బూత్ అధ్యక్షులు బూత్ కమిటీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసే చర్యలు తీసుకొని, పార్టీని విస్తరించాలని కోరారు. బూత్ కమిటీ పనితీరుతోనే బీజేపీ అధికారంలోకి వస్తుందని, అందుకే ప్రతీ బూత్ కార్యకర్త శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పశ్చిమ జోన్ బీజేపీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, 57వ డివిజన్ కార్పొరేటర్ సుమ, జిల్లా ఎలక్షన్ కన్వీనర్ బండ రమణారెడ్డి, 370 బూత్ అధ్యక్షులు ఈరెడ్డి తిరుమల రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఆప్పిడి మోహన్‌రెడ్డి, బూతు నాయకులు సోమశేఖర్, కోడూరి రామచంద్రం, ఎం.సుధాకర్‌రెడ్డి, ఓదెల చందర్ తదితరులు పాల్గొన్నారు.

